# నీలగిరి ఎక్స్‌ప్రెస్

RNI - TELTEL/2023/87644

తెలుగు దినపత్రిక


**నీలగిరి నిత్యపద్యం**

**కందం**

కోపము మనిషికి సహజము
కోపము శాంతిని యనుచును ,
కూర్మిని విరుచున్
కోపము నష్టము జేయును
కోపము  మనసుకు చికాకు
కూర్చును నరుడా

మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**


తెలంగాణ &ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు -ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు
-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా
WHATS APP నంబర్:-
9705770909 సంప్రదించండి.



సంచిక 8 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | మంగళవారం | జూలై 07, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


### ముఖర్జీ సేవలు
# నిరుపమానం

**- దలైలామాతో అనుబంధం గుర్తు చేసుకున్న కిషన్ రెడ్డి**



హైదరాబాద్,జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్): శ్యామప్రసాద్ జయంతి, దలైలామా జన్మదినం సందర్భంగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. మిగతా2లో...

### ముగ్గురు పిల్లలున్న జంటలకు
# 5వేల నజరానా

**- ఎపి ప్రభుత్వం కీలక ఆదేశాలు**



అమరావతి,జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జనాభా సమ తుల్యతను కాపాడటం , కుటుంబ సంక్షేమాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఒక వినూత్న నిర్ణయాన్ని తీసుకుంది. రాష్ట్రంలో ఎక్కువ సంతానాన్ని మిగతా2లో...



### బండి భగీరత్ బెయిల్‌పై
# ముగిసిన వాదనలు

**- తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు**

హైదరాబాద్,జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్): పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న బండి భగీరథ్ బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని బాధితురాలి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. మిగతా2లో...

## పర్యాటక ప్రాంతాల
# అభివృద్ధికి పెద్దపీట

**- ఎకో టూరిజం పార్కుల అభివృద్ధికి చర్యలు: పర్యాటకంపై సమీక్షలో సిఎం రేవంత్**



హైదరాబాద్,జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) : తారామతి బారాదరి, దుర్గం చెరువులను పూర్తిస్థాయి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పర్యాటక కేంద్రాలను గుర్తించి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధికి అసవరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పర్యాటకశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునీకీకరించాలని.. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం మిగతా2లో...



**కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి**
## అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

హైదరాబాద్,జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):కాళేశ్వరం కట్టింది, ఓపెన్ చేసింది బిఆర్‌ఎసేనని.. కూలింది తమ హయాంలోనే అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. బిఆర్‌ఎస్ కు చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే..కాళేశ్వరానికి ఈ గతి పట్టేది కాదని అన్నారు. మాజీ సిఎం కెసిఆర్, బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పై పొంగులేటి విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మిగతా2లో...

### బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్
# ముఖర్జీ జయంతి

**- ఘనంగా నివాళి అర్పించిన నేతలు రాంచంద్రరావు, దత్తాత్రేయ**
**- కాంగ్రెస్, బిఆర్‌ఎస్‌ల తీరుపై మండిపడ్డ రాంచంద్రరావు**

హైదరాబాద్,జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) : జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలను బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయతో పాటు పలువురు పార్టీ నాయకులు మిగతా2లో...



## ఆరు రోజుల పాటు ప్రధాని
# విదేశీ పర్యటన

**● ఇండోనేషియాకు చేరుకున్న ప్రధాని మోడీ ● గగనతలంలో యుద్ధవిమానాల ఎస్కార్ట్ ● ఘనంగా స్వాగతం పలికిన ఇండోనేసియా అధ్యక్షుడు**



న్యూఢిల్లీ,జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) : ప్రధాని నరేంద్రమోదీ ఇండోనేసియా పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. మోదీని ఆ దేశం ప్రత్యేకంగా స్వాగతించింది. ఆయన ప్రయాణిస్తున్న విమానం జకార్తా గగతనలంలోకి ప్రవేశించగానే.. ఆ దేశ వైమానిక దళానికి చెందిన యుద్ధ విమానాలు ఎస్కార్ట్‌గా వచ్చాయి. ప్రధాని మోదీ విమానాశ్రయానికి చేరుకోగానే ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ సోషల్ మీడియాలో పంచుకున్నారు. తాను జకార్తా చేరుకున్నానని.. ప్రబోవో సుబియాంతో స్వాగతం పలికిన తీరు తనను ఎంతగానో కదిలించిందని పేర్కొన్నారు. అన్ని రంగాల్లో ఇరు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని మరింత పెంచే లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. ఇండోనేసియాలో పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని మోదీ జులై 8న ఆస్ట్రేలియా మిగతా2లో...



# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

**దేశానికి బిజెపి క్షమాపణలు చెప్పాలన్న పొన్నం**

సిద్దిపేట,జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : అయోధ్య విరాళాల చోరీపై బిజెపి దేశానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. జేపీ నాయకులు.. రాముని పేరుతో, అక్షింతలపై విరాళాలు అడుక్కున్నారని విమర్శించారు. బీజేపీ నాయకుల అవినీతిని గుర్తించి అయోధ్య ప్రజలే ఆ పార్టీ ఎంపీని ఓడించారన్నారు. ఈ విషయంలో బీజేపీ స్పందించి.. దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీరామునికి రామ జన్మభూమిలో రామ మందిర విరాళారం నిర్మాణానికి ప్రజలు ఎవరి స్థితికి తగ్గట్టు వారు విరాళాలు ఇచ్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. విరాళాల్లో కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. రాజకీయంగా ఎదగడానికి రాముని పేరును కమలం పార్టీ వాడుకుందని ఆరోపించారు. రాజకీయం వేరు, భక్తి వేరని మంత్రి తెలిపారు. ఈ విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, అమిత్ షా, యూపీ ముఖ్యమంత్రిదే బాధ్యత అని అన్నారు. రాముడి హుండీలోని విరాళాలను ఎత్తుకెళ్లడం దేశ ప్రజలకు అవమానకరమన్నారు. భక్తి పేరుతో, రాముని పేరుతో రాజకీయం చేసే వారి రంగును మిగతా2లో...

# జూన్ 2028 నాటికి ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి

**● కార్మికుల భద్రతకు ఎలాంటి రాజీ లేదు ● ప్రాజెక్టు పూర్తితో 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు ● టన్నెల్, రిజర్వాయర్లు, కాలువల పనులు సమాంతరంగా పూర్తి ● మూడింతలు పెంచిన సిబ్బంది... ఆధునిక యంత్రాలతో పనులు వేగవంతం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



హైదరాబాద్,జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్) : దక్షిణ తెలంగాణ రైతుల దశాబ్దాల కల అయిన ఎలిమినేటి మాధవరెడ్డి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టును జూన్ ?2028 నాటికి తప్పకుండా పూర్తి చేస్తామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో టన్నెల్ పనుల్లో పాల్గొంటున్న కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఆయన తేల్చిచెప్పారు. ÷రిళిమవారం రోజున డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టుపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించిన మంత్రి, ఈ ప్రాజెక్టు కేవలం ఇంజినీరింగ్ నిర్మాణం మాత్రమే కాదని, దక్షిణ తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షకు రూపం ఇవ్వడమేనని పేర్కొన్నారు. ప్రభుత్వం అవసరమైన నిధులు, భూసేకరణ, సాంకేతిక అనుమతులు, పరిపాలనా అనుమతులను వేగంగా పూర్తి చేసి పనులు నిరంతరాయంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. టన్నెల్‌తో పాటు డిండి ప్రాజెక్టు, బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లు, కాలువల నిర్మాణాన్ని మిగతా2లో...

## కాళేశ్వరంను కూలేశ్వరం
# చేసింది ఎవరు?

**● లక్ష కోట్లు పెట్టి ప్రజల సొమ్ము దుబారా చేశారు**
**● కాళేశ్వరంపై కెటిఆర్ డ్రామాలు కట్టిపెడితే మంచిది**
**● బిఆర్‌ఎస్ తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క**



మహబూబాబాద్,జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్) : కాళేశ్వరం పేరుతో కెటిఆర్ డ్రామాలు చేస్తున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ తీరుపై పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మహబూబాబాద్‌లో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. కేటీఆర్‌కు అధికార దాహమే తప్ప... ప్రజలపై ప్రేమ లేదని విమర్శించారు. మిగతా2లో...

RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



# ముగ్గురు పిల్లలున్న జంటలకు 5వేల నజరానా

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా సరికొత్త నగదు బహుమతులను, ప్రోత్సాహకాలను ప్రకటిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. దక్షిణాది రాష్ట్రాల్లో మారుతున్న జనాభా రేటు, వృద్ధుల సంఖ్య పెరుగుతుండటం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ అడుగులు వేస్తోంది. నూతన విధానం ప్రకారం? ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న కుటుంబాలను ప్రభుత్వం ప్రత్యేకంగా అభినందించనుంది. ఇందులో భాగంగా ప్రతి జిల్లాలో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన మూడు ఉత్తమ జంటలను ఎంపిక చేసి, వారికి రూ. 5,000 చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేయనున్నారు. వైద్య ఆరోగ్య శాఖ సమక్షంలో ఈ ఎంపిక పక్రియ పారదర్శకంగా జరగనుంది. కేవలం సంతానాన్ని పెంచడమే కాకుండా, తల్లి మరియు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇందులో భాగంగా ఒక కాన్పుకు, మరో కాన్పుకు మధ్య కనీసం రెండేళ్ల కాలం పాటు విరామం పాటించిన దంపతులకు సైతం రూ. 5,000 నగదు ప్రోత్సాహకాన్ని అందించాలని నిర్ణయించారు. ఇది తల్లుల శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుందని అధికారులు భావిస్తున్నారు. సరికొత్త విధానాలు , కుటుంబ నియంత్రణ/సంక్షేమ మార్పులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాల కోసం పబ్లిసిటీ బ్జడెట్ కింద రూ. 56 లక్షల నిధులను విడుదల చేసింది. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి ఒక్కరికీ ఈ పథకాలపై స్పష్టత వచ్చేలా సమాచార శాఖ, ఆరోగ్య శాఖలు కలిసి పనిచేయను న్నాయి. ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక వారోత్సవాన్ని నిర్వహించనుంది. ఈ నెల 11వ తేదీ నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టనున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ అధికారులు పాల్గొని అర్హులైన దంపతులను గుర్తించి, ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పిస్తారు. ఈ ప్రతిపాదనలు భవిష్యత్తులో ఏపీ జనాభా స్థిరీకరణకు, మానవ వనరుల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

# ఆరు రోజుల పాటు ప్రధాని విదేశీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

చేరుకుంటారు. జులై 9న అక్కడ జరిగే 'మెల్‌బోర్న్ మీట్స్ మోదీ' కార్యక్రమంలో పాల్గొంటారు. అక్కడి నుంచి న్యూజిలాండ్‌కు వెళ్లనున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో-పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు. అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో-పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించను న్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు. ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా-ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు. ఆస్ట్రేలియాపర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడు లు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించ నున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

# బిజెపి కార్యాలయంలో శ్యామాప్రసాద్ ముఖర్జీ జయంతి

(మొదటి పేజీ తరువాయి)

పాల్గొని శ్యామా ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ.. అఖండ భారత సాధన కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత శ్యామా ప్రసాద్ ముఖర్జీ సేవలను స్మరించు కున్నారు. దేశ సమైక్యత, జాతీయత కోసం ఆయన చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదా యకమని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర రాజకీయా లపై స్పందించిన ఆయన కాళేశ్వరం ప్రాజెక్టు అంశం లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రాజకీయ నాటకాలు ఆడుతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం డ్యాం భద్రతపై జాతీయ డ్యాం భద్రతా సంస్థ హెచ్చరికలు చేసినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఇప్పటికీ మరమ్మతులు ప్రారంభించక పోవడం ప్రభుత్వ ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకుని భారీ అవినీతికి పాల్పడిందని ఆరోపించిన రాంచందర్ రావు, ఆ అవినీతి అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. అవినీతిపై నామమాత్ర చర్యలతో ప్రభుత్వం చేతులు దులుపుకుందని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. మరోవైపు హైడ్రా చర్యలపై కూడా ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదల ఇళ్లను మాత్రమే కూల్చివేస్తున్నారని, అయితే ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఫాతిమా విద్యాసంస్థలలో నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు అధికారులే కోర్టుకు తెలిపారని, హైకోర్టు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఆక్రమణలు జరిగినట్లు అంగీకరించినప్పటికీ అక్రమ నిర్మాణాలను తొలగించకపోవడం వెనుక కాంగ్రెస్, ఎంఐఎం దోస్తీ కారణమని రాంచందర్ రావు ఆరోపించారు. హైడ్రా నిష్పక్షపాతంగా పనిచేసి అందరికీ ఒకే విధమైన న్యాయం చేయాలని, హైకోర్టు ఆదేశాల మేరకు ఎంఐఎంకు చెందిన అక్రమ నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్, ఎంఐఎం, హైడ్రా వైఖరికి వ్యతిరేకంగా బీజేపీ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేపడుతుందని రాంచందర్ రావు అన్నారు.

# జూన్ 2028 నాటికి ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తి



(మొదటి పేజీ తరువాయి)

ఒకే సమగ్ర ప్రాజెక్టుగా భావించి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో టన్నెల్ పనులు పునఃప్రారంభించిన తర్వాత ఇప్పటికే అర కిలోమీటర్‌కు పైగా పురోగతి నమోదైందని తెలిపారు. దేవరకొండ వైపు నుంచి పనులు సంతృప్తికరంగా కొనసాగుతున్నాయని, శ్రీశైలం వైపు కూడా అన్ని భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పనులు సాగుతున్నాయని చెప్పారు. టన్నెల్ పనులను మరింత వేగవంతం చేసేందుకు మూడు అత్యాధునిక ఆర్మ్ బూమర్ యంత్రాలు ముంబై పోర్టుకు చేరాయని, ఈ నెలాఖరులో పనుల ప్రదేశానికి చేరుకుని నిర్మాణ వేగాన్ని మరింత పెంచనున్నాయని వెల్లడించారు. ఎస్ఎల్‌బీసీ ద్వారా శ్రీశైలం జలాశయం నుంచి 40 టీఎంసీల నీటిని తరలించి 4.01 లక్షల ఎకరాలకు సాగునీరు, 618 ఎ÷-లోరైడ్ ప్రభావిత గ్రామాలకు సురక్షిత తాగునీరు, అలాగే పారిశ్రామిక అవసరాలకు నీటి సరఫరా అందుతుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టుకు సవరించిన పరిపాలనా అనుమతి వ్యయం సుమారు రూ.12,718 కోట్లు అని తెలిపారు. పనుల వేగం ఎంత ముఖ్యమైనదైనా, కార్మికుల భద్రత దానికంటే ముఖ్యమని మంత్రి స్పష్టం చేశారు. టన్నెల్ అంతటా తగిన లైటింగ్, సమర్థవం తమైన వెంటిలేషన్, సీనియర్ జియాలజిస్టులు, అథారిటీ ఇంజినీర్లు, నిపుణుల నిరంతర పర్యవేక్షణతో పనులు కొనసాగించాలని ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. న్నెల్ వద్ద పనిచేసే సిబ్బందిని ఇప్పటికే మూడింతలు పెంచినట్లు, అదనపు యంత్రాలు, ప్రత్యేక పరికరాలు, సాంకేతిక నిపుణులను సమీకరిస్తున్నట్లు తెలిపారు. యంత్రాల రవాణా, కస్టమ్స్ అనుమతులు, సాంకేతిక సిబ్బంది నియామకం వంటి అంశాల్లో ఎలాంటి ఆలస్యం జరగకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డిండి ప్రాజెక్టు, నక్కలగండి రిజర్వాయర్, పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, కాలువల నెట్‌వర్క్ పూర్తయితేనే ఎస్-ఎల్‌బీసీ పూర్తి ప్రయోజనాలు రైతులకు అందుతాయని మంత్రి తెలిపారు. భూసేకరణ పరిహారాన్ని రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసే పక్రియను వేగవంతం చేయాలని సూచించారు. హై లెవల్ కెనాల్, లో లెవల్ కెనాల్, ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం, కాలువల సామర్థ్య పెంపు పనులపైనా సమీక్ష నిర్వహించిన మంత్రి, అవసరమైన చోట కాలువలను విస్తరించి భవిష్యత్తులో అదనపు నీటి ప్రవాహాలను సురక్షితంగా మోయగల విధంగా రూపకల్పన చేయాలని అధికారులను ఆదేశించారు. 'ఎస్ఎల్‌బీసీ, డిండి ప్రాజెక్టులను జూన్?2028 నాటికి అన్ని విధాలుగా పూర్తి చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. ఈ ప్రాజెక్టులు దక్షిణ తెలంగాణ రైతాంగానికి శాశ్వత సాగునీటి భరోసా, బాధిత ప్రాంతాలకు సురక్షిత తాగునీరు అందించి ఆ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ చూపిస్తాయి' అని అన్నారు. సమీక్షలో నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఈ. శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, ఇంజినీర్-ఇన్-చీఫ్ (జనరల్) వి. రమేష్ బాబు, ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

కింద వికారాబాద్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్నారు. అక్కడ వీరభద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు యాదగిరిగుట్ట తరహాలో కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీశాఖ భూములను ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలన్నారు. గుర్రంగూడ ఎకో పార్కు తరహాలో నగరంలో మరిన్ని పార్కులను తీర్చిదిద్దాలని సూచించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయాలి. అర్బన్ ఫారెస్ట్ ప్రాజెక్టుల కోసం ప్రత్యేకాధికారులను నియమించాలన్నారు. పురానాపూల్, హెరిటేజ్ బ్రిడ్జిలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలి. ట్రాఫిక్‌ను మళ్లించి బ్రిడ్జిపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలి. డిసెంబర్‌లో జరిగే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమిట్ ఏర్పాట్లు ప్రారంభించాలని సీఎం రేవంత్ దిశానిర్దేశర చేశారు.

# అయోధ్య విరాళాల దోపిడీ వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు గుర్తించాలని తెలిపారు. దేవుడి పేరుపై బీజేపీ స్కాం చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. అయోధ్యలో రామ జన్మభూమి నిర్మాణం జరగాలనీ శిలాన్యాసం రాజీవ్ గాంధీ గారు వేశారు..అయోధ్య ట్రస్ట్ నిర్వాహకులు ప్రధాని మోడీ, అమిత్ షా,ముఖ్యమంత్రి గారికి సన్నిహితులు వారు ఎందుకు స్పందించడం లేదన్నారు. హుండీలు కొల్లగొట్టారు..రాముని పేరు మీద దేశ వ్యాప్తంగా వసూలు చేసిన చందాలు ఎత్తుకొని పోయారు.. ఇక్కడ ప్రతి ఊర్లో అక్షింతలు పంచి ఓట్లు అడిగారు.. మీకు రామునికి వ్యతిరేకం కాదు..మేము శ్రీరాముడి కళ్యాణంలో పాల్గొంటాం..ఇల్లంతకుంట రామాలయంలో నేను ఎంపీగా ఉన్నప్పుడు ప్రారంభించిన భోజన కార్యక్రమం ఇప్పటికీ నడుస్తుంది..రామాలయం పై బీజేపీ పెద్దలు స్పందించాలి...భక్తి పేరు మీద రాముని పేరు మీద రాజకీయాలు చేసే వారు మాట్లాడాలని పొన్నం అన్నారు. అక్కడ జరిగిన దానిపై పొరపాటు అని దేశ ప్రజలకు క్షమాపణలు అడగాలి..రామ జన్మభూమి అయోధ్య ఆలయంలో సొమ్ములు దొంగిలించడంపై హిందువులు అందరికీ అవమానం..దేవుడి పేరు మీద జరిగిన స్కాం.. దేవుడి స్కాం కి వాడుకున్న పార్టీ బీజేపీ అన్నారు. మజ్లిస్ పేరు తీయంది కిషన్ రెడ్డి బతకడు..కిషన్ రెడ్డి గెలవాలంటే మజ్లిస్ ను తిట్టాలి ఇది వారి రాజకీయాలు అంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఓటరు సవరణ పక్రియ జరుగుతుంది. ఓటరు సవరణ ప్రజాస్వామ్యంలో చాలా ముఖ్యమైంది..ప్రతి ఇంటింటా ఎన్యూమరేషన్ ఫారాలు చేరాయి.. బిఎల్‌వోలతో సమన్వయం చేసుకుంటూ అర్హత కలిగిన ఒక ఓటు కూడా మిస్ కాకుండా చూడాలన్నారు. నేను స్వయంగా ఏడు మండలాలు ప్రత్యక్షంగా తిరిగాను..మా పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చాం..హైదరాబాద్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో బతిస పై ఉప ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో జరిగింది..ఓటరు సవరణ పక్రియ విజయవంతంగా జరగాలని అన్నారు.

# ముఖర్జీ సేవలు నిరుపమానం

(మొదటి పేజీ తరువాయి)

ముఖర్జీ సేవలను ఆయన కొనియాడారు. అలాగే దలైలామా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలలని ఆకాంక్షించారు. దలైలామాతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ .. హైదరాబాద్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి సర్కారుకు మజ్లిస్ పార్టీ అంటే భయమా, ప్రేమా లేక రెండూ ఉన్నాయా అని ఆయన ప్రశ్నించారు. భూములు, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో కమీషన్ల కోసం ఆరాటపడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఇందుకోసం సామాన్య ప్రజల జీవనోపాధిని బలిచేస్తోందని ఆరోపించారు. అదే సమయంలో మజ్లిస్ పార్టీ అగ్రనేతల ప్రయోజనాలను కాపాడేందుకు ఈ ప్రభుత్వం ఎంత దూరమైనా వెళ్లేందుకు వెనుకాడటం లేదని మండిపడ్డారు. రేవంత్ సర్కార్ సాగిస్తున్న పక్షపాత పాలనకు హైడ్రా చర్యలే ప్రత్యక్ష ఉదాహరణ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# బండి భగీరత్ బెయిల్‌పై ముగిసిన వాదనలు

(మొదటి పేజీ తరువాయి)

భగీరథ్‌కు బెయిల్ మంజూరు చేస్తే సాక్షులను ప్రభావితం చేసే అవకాశముందని కోర్టులో పేట్ బషీరాబాద్ పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. నిందితుడిపై బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో కేసు నమోదు చేశామని తెలిపారు. బాలిక వాంగ్మూలాన్ని నమోదు చేశాక ఆరోపణలు తీవ్రంగా ఉండట ంతో అభియోగాలను సవరించినట్లు పోలీసులు చెప్పారు. బాధితురాలి వాంగ్మూలం ప్రకారం నిందితుడు స్నేహం పేరుతో పరిచయం చేసుకుని, పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడంటూ ప్రభు త్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. బండి భగీరథ్ తండ్రి కేంద్ర మంత్రి కాబట్టి కేసుపై ప్రభావం చూపుతోందని బాధితురాలి తరఫు న్యాయవాది వాదించారు. దర్యాప్తు దశలో బెయిల్ మం జూరు చేయవద్దని కోరారు. ఇంకా ఈ కేసులో సాక్షులను విచారణ చేయాల్సి ఉందని.. బెయిల్‌పై బయటకు వస్తే సాక్షులు స్టేట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. బండి భగీరథ్ జైల్లో ఉన్నప్పుడే కేసు విచారణ పారదర్శకంగా జరుగుతుందని కోర్టులో బాధితురాలి తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది.

# కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలి: పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..కాళేశ్వరం కట్టడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి రూ.లక్షల కోట్లు వచ్చాయి కానీ పేదవా డికి ఇల్లు కట్టించి ఇవ్వడానికి వారికి మనసు రాలేదని పొంగులేటి మండిపడ్డారు. బిఆర్ఎస్ సలహా లు, సూచనలు ఇస్తామంటే అసెంబ్లీ పెడతామని, కాళేశ్వరం ఎనిమిదో వింత అన్న పెద్దమనిషి అసెంబ్లీకి రావాలని సూచించారు. బిఆర్ఎస్ చేసిన పాపాలన్నీ చెప్పి అసెంబ్లీ సాక్షిగా కడుక్కోవాలని, ఇప్పటికైనా అసెంబ్లీకి వచ్చి కాళేశ్వరంపై వివరణ ఇవ్వాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు.

# కాళేశ్వరంను కూలేశ్వరం చేసింది ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)


పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేశారని మంత్రి ప్రశ్నించారు. కాళేశ్వరం కట్టింది.. కూలిపోయింది బీఆర్ఎస్ హయాంలోనే అని ప్రస్తావించారు. కాళేశ్వరం పేరుతో లక్షన్నర కోట్లను వృథా చేశారని ఆరోపించారు. మళ్లీ అధికారం కావాలంటున్నారని.. ఆ ప్రాజెక్టులో నీటిని నిల్వచేస్తే పరివాహక గ్రామాలన్నీ కొట్టుకుపోవాలని కేటీఆర్ చూస్తున్నారా.. అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. పదేళ్లలో తెలంగాణ ప్రజల జీవితాలను బీఆర్ఎస్ తాకట్టు పెట్టిందని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో నీటి పారుదల శాఖను నాశనం చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నాయకులు ఏది ముట్టుకుంటే అది నాశనమని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్ శాఖను చక్కదిద్దామని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకుల లాభం కోసం కాళేశ్వరం కట్టారు తప్ప.. తెలంగాణ ప్రజల కోసం కాదని చెప్పుకొచ్చారు. కోట్లు ఖర్చు చేసి నామమాత్రపు ఆయకట్టు ఇచ్చారని మంత్రి తెలిపారు. ఆ ప్రాజెక్టులు అన్ని అసంపూర్తిగా ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టింది కేసీఆర్ హయాంలోనే.. కూలిపోయింది వాళ్ల హయాంలోనే అని ఇంజినీర్లు రిపోర్ట్ ఇచ్చారని ప్రస్తావించారు. కన్నెపల్లి పంపు దగ్గరకు పోయి ప్రాణహిత పంపు ఆన్ చేసి నీళ్లు ఇవ్వాలంటూ మాజీ మంత్రి కేటీఆర్ నాటకాలు ఆడుతున్నారని వ్యంగ్యంగా అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు సరిగ్గా కడితే ఈ పరిస్థితి వచ్చేది కాదని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ వల్లే కాళేశ్వరం నీళ్లు ఉపయోగించలేక పోతున్నామని అన్నారు. నాసిరక నిర్మాణం వల్లే మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులు ఉపయోగించలేక పోతున్నామని మంత్రి ఉత్తమ్ వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఫౌండేషన్ తప్పుగా ఉందని అధికారులు రిపోర్ట్ ఇచ్చారని తెలిపారు. కాళేశ్వరం ఇలానే కొనసాగిస్తే ప్రమాదమని అంతర్జాతీయ, జాతీయ నీటి నిపుణులు నివేదిక ఇచ్చారని అన్నారు.

RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
మంగళవారం, జూలై 07, 2026



# తీదేడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన

**➔ ఓటర్ల జాబితా సవరణకు సహకరించాలి – ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి**



**దేవరకొండ,జూలై 06(నీలగిరి ఎక్స్ ప్రెస్):** చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...గ్రామ ప్రజలు తమ ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి,కొత్త ఓటరు నమోదు,పేరు మార్పులు, చిరునామా మార్పులు, తప్పుల సవరణలు, మర ణించిన వారి పేర్ల తొలగింపు వంటి అంశాలకు సంబంధించిన దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత అధికారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆమె సూచించారు. గ్రామ ప్రజలు ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా అవసరమైన పత్రాలతో ముందుకు వచ్చి సహకరించాలని, పారదర్శకమైన మరియు ఖచ్చితమైన ఓటర్ల జాబితా తయారీలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని ఆమెఅన్నారు. అధికారులు సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ ఉలుపాల శేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ బి.ఎల్.ఓ సిమర్ల శ్రీను యా దవ్, జూనియర్ అసిస్టెంట్ రజిత, గ్రామ పాలన అధికారి యాదయ్య, రికార్డు అసిస్టెంట్ వెంకన్న,బి.ఎల్.ఓ లు చింతకుంట్ల అంజమ్మ, గంటెల చంద్రయ్య,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్లలో ఫీజుల రాయితీ కోసం జర్నలిస్టుల ధర్నా



**మర్రిగూడ, జూలై 6 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో 50 శాతం ఫీజుల రాయితీ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం టియుడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా నిర్వహించారు. అనంతరం మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీయుడబ్ల్యూజే (ఐజేయు) మండల అధ్యక్షుడు ఆకుల రఘుమయ్య, కుక్కడపు ముత్యాల గౌడ్,మహేశ్వరం సతీష్,పగడాల అంజి, ముద్ధం శ్రీనివాస్, లింగస్వామి,కొంపల్లి నాగరాజు, మహేందర్, బురుగు నాగరాజు గుప్త, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# యరగండ్లపల్లిలో ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన



**మర్రిగూడ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలోని యరగండ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న ఎస్ఐఆర్ 2026 ప్రక్రియలు భాగంగా 241, 242 పోలింగ్ కేంద్రాలను మండల తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు మరియు మండల ఎంపీడీవో మున్నయ్య కలిసి పరిశీలిం చారు .బీఎల్ఓలు అందజేసిన ఎన్యుమరేషన్ ఫారాలను గ్రామస్తులు నింపి తిరిగి అందజేయాలని సూచించారు. బీఎల్ఓల ద్వారా యాప్‌లో ఆన్‌లైన్ నమోదు విధానాన్ని కూడా ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యరగండ్లపల్లి గ్రామ సర్పంచ్ వల్లంల సంతోష్ యాదవ్, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, రాములు, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక




**పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. పెద్దపల్లి పట్టణంలోని బి.ఎం.ఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకాడమీలో ఎన్నికల ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు రామాంజనేయులు హాజరై నూతన కార్యవర్గ సభ్యులను అభినందించారు. జిల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడాభివృద్ధికి సవిష్టిగా కృషి చేసి, గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన యువ క్రీడాకారులను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా ఎం. రాజేశం, ప్రధాన కార్యదర్శిగా కర్ర వెంకటేష్, కోశాధికారిగా ఐ. రాము, ఉపాధ్యక్షుడిగా జి. నారాయణ, సంయుక్త కార్యదర్శిగా పి. చందర్ ఎన్నికయ్యారు. సభ్యులుగా రామ్ చరణ్, లక్ష్మణ్, సూర్యనారాయణ, నర్సి ంగ్ ఎంపికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు మాటాడుతూ జిల్లాలో కిక్ బాక్సింగ్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, యువ క్రీడాకారులను ప్రోత్సహిస్తూ జిల్లా స్థాయిలో పోటీలు, శిక్షణా శిబిరాలు నిర్వ హించి ప్రతిభకు తగిన అవకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉం టామని తెలిపారు. బి.ఎం.ఆర్ కరాటే అండ్ కిక్ బాక్సింగ్ అకా డమీ వ్యవస్థాపకుడు బండారి సంతోష్ నూతనంగా ఎన్నికైన స భ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి నాయకత్వంలో జి ల్లాలో కిక్ బాక్సింగ్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అమరవీరులను అవమానించొద్దు బాణావత్ గోవింద్ నాయక్




**ఖానాపూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సాంఘిక సంక్షేమ శాఖపై ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేస్తూ అమరవీరుల త్యాగాలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం సరికాదని ఆదివాసి కాంగ్రెస్ నిర్మల్ జిల్లా చైర్మన్ బాణావత్ గోవింద్ నాయక్ తీవ్రంగా ఖండించారు. అమరవీరుల రూపం వంటి పవిత్ర స్థలాన్ని రాజకీయ వేదికగా మార్చడం బాధాకరమని, నిజంగా చర్చకు సిద్ధమైతే ప్రజలు ఎన్నుకున్న అసెంబ్లీలోనే చర్చించాలని ఆయన స్పష్టం చేశారు. పదేండ్ల పాటు టీఆర్ఎస్ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖను నిర్లక్ష్యం చేసి ఇప్పుడు ఆరోపణలు చేయడం ప్రజలను మోసం చేసే ప్రయత్నమని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై సవాళ్లు విసరడం మానేసి అసెంబ్లీలో ఆధారాలతో మాట్లాడాలని కోరారు. ప్రత్యేకంగా ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి హాజరై దళిత బంధు, గురుకుల విద్య, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విని యోగంపై బహిరంగంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో సాంఘిక సంక్షేమ రంగం తీవ్రంగా నష్టపోయిందని, వేలాది అర్హులను నిరాశపరిచారని గోవింద్ నాయక్ ఆరోపించారు.

# సీపీఐ నాయకుడు వెంకన్న మృతి పార్టీకి తీరని లోటు

**హుస్నాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సీపీఐ సీనియర్ నాయకుడు దొంతరవేని వెంకన్న మృతి పార్టీకి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి అంకితభావంతో పనిచేసిన వెంకన్న ప్రజా సమస్యల పరిష్కార పోరాటాల్లో ఎల్లప్పుడూ ముందుండేవారని, గ్రామ శాఖ కార్యదర్శిగా, జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా పార్టీ అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహించారని గుర్తుచేశారు. నీతి, నిజాయితీ, అంకితభావానికి ప్రతీకగా నిలిచిన ఆయన మృతి పార్టీకి తీరని లోటని, కుటుంబానికి సీపీఐ అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు, మండల నాయకులు, గ్రామ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి



**➔ జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి**

**పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి, అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో శ్రీరాంపూర్ మండలం మంగపేట గ్రామానికి చెందిన ఏ. లక్ష్మి అంగన్వాడి పోస్టు కేటాయించాలని, ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన మహంకాళి వీరమ్మ, గొట్టె లింగమ్మలు బోర్వెల్ ఏర్పాటు చేయాలని, మంథని పట్టణానికి చెందిన భీమనపల్లి సుందర్ తన కుమార్తెకు బీసీ గురుకుల పాఠశాలలో సీటు ఇవ్వాలని దరఖాస్తులు సమర్పి ంచారు. డిఆర్ఓ సంబంధిత శాఖలకు రాసి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరి పాల న అధికారి బి. ప్రకాష్, జిల్లా అధికారులు, పర్యవేక్షకులు ఈశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం విశ్వకర్మతో కుమ్మరి వృత్తికి కొత్త ఊపిరి



**హుస్నాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎల్కతుర్తి మండలం దామెర గ్రామానికి చెందిన కుమ్మరి వృత్తిదారుడు నాంపల్లి కోటికి పీఎం విశ్వకర్మ యోజన కింద ప్రత్యేక శిక్షణతో పాటు ఆధునిక పరికరాలు అందజేశారు. ఈ పథకం ద్వారా నెల రోజుల శిక్షణ, రోజుకు రూ.500 స్టైపెండ్, రూ.15 వేల టూల్‌కిట్ ప్రోత్సా హకం, ఆధునిక ఎలక్ట్రిక్ కుమ్మరి చక్రం, వృత్తికి అవసరమైన పరికరాలు అందించారు. నాంపల్లి కోటి మాట్లాడుతూ పార్టీ భేదా లు చూడకుండా కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయం వల్ల తన వృత్తి అభివృద్ధి చెందుతుందని ఆనందం వ్యక్తం చేశారు .నాయకులు మాట్లాడుతూ సంప్రదాయ వృత్తిదారులకు పునర్జీవం పోసే లక్ష్యంతో పీఎం విశ్వకర్మ యోజన అమలు అవుతోందని, శిక్షణ, పరికరాలు, ఆర్థిక సహాయంతో స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి వృత్తి_దారుడు ఈ పథకాన్ని సద్వి నియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్య క్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్, దామెర శక్తి కేంద్రం ఇంచార్జ్ ఠాకూర్ సామ్సంగ్, మంకని చిరంజీవి, అంబీర్ శ్రీనివాస్, కొమ్మిడి లచ్చిరెడ్డి, గౌరె ప్రవీణ్, డాక్టర్ కదారి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ పనుల పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



**పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య 25, 32వ వార్డులను సందర్శించి శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు ఆయనకు శాలువాతో సన్మానం చేశారు.ఎన్ఎస్ భవన్, తిలక్‌నగర్ ప్రాంతాల్లో పరిశీలన అనంతరం చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సహకారంతో 25, 26వ వార్డులకు రూ.1.50 కోట్లు, 32వ వార్డుకు రూ.69 లక్షలతో అభి వృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు తడి--పొడి చెత్తను వేరుచేసి మున్సి పల్ సిబ్బందికి అందజేయాలని, రోడ్లపై లేదా కాలువల్లో చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. స్వచ్ఛ పెద్దపల్లికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు, సా ని టరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్‌సిబ్బంది పాల్గొన్నారు.

## అయోధ్య రాముని పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని మంత్రి పొన్నం విమర్శలు



**హుస్నాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అయోధ్య రామమందిరం పేరుతో రాజకీయాలు చేస్తూ భారీ అవినీతికి పాల్పడ్డారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. జిల్లెల్ల గడ్డలో విలేకరులతో మాట్లాడుతూ ఆ యన, రామమందిరం కోసం ప్రజలు ఇచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారని, హు ం డీలు కొల్లగొట్టారని, దేశవ్యాప్తంగా వసూలు చే సిన చందాలను ఎత్తుకుపోయారని విమర్శి ంచా రు. రాముని పేరుతో ఓట్లు అడిగిన వా రిని అయోధ్య ప్రజలు ఓడగొట్టారని, దీనిపై బీజేపీ నేతలు దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రధాని మోడీ, అమిత్ షా, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వంటి నేతలు ఈ ఆరోపణలపై స్పందించకపోవడం హిందు వు లకు అవమానమని ఆయన పేర్కొన్నారు. భక్తి పేరుతో రాజకీయాలు చేయడం కాంగ్రెస్ విధానం కాదని, రామాలయాలపై అవినీతి ఆరోపణలపై బీజేపీ నేతలు మౌనం విడవాలని ఆయన స్పష్టం చేశారు.

## కోర్టు తరలించవద్దని జనసేన నేతల డిమాండ్



**హుస్నాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** హుస్నాబాద్ పట్టణంలో ప్రజలకు అందుబాటులో ఉన్న కోర్టును తరలించకుండా, పట్టణంలోనే కొత్త కోర్టు భవనం నిర్మించాలని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ తగరపు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ప్రస్తుతం కొత్త కోర్టు భవనాల నిర్మాణం పేరుతో పట్టణానికి దూరంగా నిర్మిస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని ఆ యన పేర్కొన్నారు. కోర్టును తరలించే ఆలోచన మానుకొని, ప్రస్తుతం ఉన్న ప్రదేశంలోనే నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో అనిల్, శ్రీకాంత్, రమేష్, సాయి, సతీష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రిజిస్ట్రేషన్ ఆరోపణలు




**పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామ శివారులో సర్వే నంబర్ 226లో మిగులు భూమి లేకపోయినా, 18 గుంటల భూమిని అక్ర మంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి నష్టం కలిగించారని రైతులు ఆరోపించారు. రైతుల కథనం ప్రకారం, సర్వే నంబర్ 226లో మొత్తం 11 ఎకరాల 20 గుంటల భూమి ఉండగా, అం దులో 2 ఎకరాల 10 గుంటలు ప్రభుత్వం స్వా ధీనం చేసుకుంది. మిగిలిన 9 ఎకరాల 10 గుంటలు సింగిరెడ్డి కుటుంబం ఆధీనంలో ఉన్నా యని, అదనపు భూమి ఏదీ లేదని తెలిపారు. అయినప్పటికీ 2012లో, 2015లో వరుసగా అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయని ఆరో పించారు.సమాచార హక్కు చట్టం ద్వారా సేక రించిన వివరాలు, తహసీల్దార్ నివేదికలో కూ డా మిగులు భూమి లేదని స్పష్టమైందని రైతులు తెలిపారు. అయినప్పటికీ రికార్డుల్లో మళ్లీ నమోదు చేయడం జరిగిందని వారు ఆరోపి ంచారు.రైతు నాయకులు మాట్లాడుతూ, లేని భూమిని రికార్డుల్లో నమోదు చేసి ప్రభుత్వానికి నష్టం కలిగించిన వ్యక్తులు, వారికి సహక రించి న అధికారులపై నిష్పాక్షిక విచారణ జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, 18 గుంటల అక్రమ నమోదును శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో సింగిరెడ్డి రామచంద్రారెడ్డి, కోటిచింతల మురళీధర్ రావు, తాటికొండ అనిల్, భీం సేన్ గొడిసేలా తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన నాల్గవ విడత మెగా సర్జికల్ క్యాంపు



**అమ్రాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట ఏరియా హాస్పిటల్‌లో నిర్వహి ం చిన నాల్గవ విడత మెగా సర్జికల్ క్యాంపు వి జయవంతంగా ముగిసింది. ఈ క్యాంపు ద్వా రా ఇప్పటివరకు 300 మంది రోగులకు ఉ చిత శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర వ్వహి ంచినట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. ఇప్పటికే పేర్లు నమోదు చేసుకున్న మిగిలిన రోగులకు త్వరలో ప్రత్యే కంగా మరో రోజు క్యాంపు నిర్వహించి ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు ఆయన పేర్కొ న్నారు. అచ్చంపేటతో పాటు పరిసర ప్రాం తాల ప్రజలు ఈ క్యాంపును వినియో గిం చు కుని నాణ్యమైన వైద్య సేవలు పొందారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, అచ్చంపేట నియో జకవర్గాన్ని విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం. ఏరియా హాస్పిటల్‌కు త్వరలోనే అన్ని వసతులు సమకూర్చనున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిం టెం డెంట్ శ్రీనివాసులు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ తార సింగ్, డాక్టర్ ప్రభు, డాక్టర్ మ హేష్, ప్రతిప్ రాజ్, బాల్ సింగ్‌తో పాటు ఇత ర మహిళా వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాలో 99.2 శాతం ఎన్యూమరేషన్ ఫార్ములా పంపిణీ




**నల్లగొండ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో భాగంగా నల్లగొండ జిల్లాలో ఇప్ప టివరకు 99.2 శాతం ఎన్యూమరేషన్ ఫారా లు పంపిణీ చేసినట్లు రెవెన్యూ అదనపు కల ెక్టర్ జె. శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధి కారి సుదర్శన్ రెడ్డికి వివరిం చారు. సోమ వా రం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆధ్వ ర్యంలో హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలె క్టర్లు, ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫ ె ంన్స్ ద్వారా "సర్" కార్యక్రమంపై సమీక్ష జరి గింది.అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మి గిలిన ఎన్యూమరేషన్ ఫారాలను రేపటిలోగా పంపిణీ చేస్తామని, డిజిటైజేషన్ ఇప్పటివరకు 25% పూర్తయిందని తెలిపారు. ప్రతిరోజు 10% చొప్పున డిజిటైజేషన్ వేగవంతం చేసే లా ప్రణాళిక రూపొందించామని వివరిం చా రు.బీఎల్ఓలు చురుకుగా లేని చోట సంబ ం ధిత మండలాల జూనియర్ అసిస్టెంట్లు, రెవ ెన్యూ ఇన్స్పెక్టర్లను సహకారంగా నియమి ంచా మని, వీరందరికీ సర్ కార్యక్రమంపై హ్యాం డ్సన్ ట్రైనింగ్ ఇచ్చామని అదనపు కలెక్టర్ తెలిపారు.

## ఓటర్ జాబితా సవరణ పరిశీలన



**నందికొట్కూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ సర్వేలో భాగంగా నందికొట్కూరు పట్టణంలోని 70వ బూత్ పరిధిలో సోమవారం బిఎల్ఓ మాధవస్వామి, వైఎస్ఆర్సిపి టౌన్ వైస్ సెక్రటరీ ఆయిల్ షఫీ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలు పరిశీలించారు.వార్డ్ ప్రజలకు అవసరమైన సమాచారం అందజేస్తూ, ఓటర్ల ఎన్యూమరేషన్ ఫారంలను ఫిల్‌అప్ చేసి నమోదు ప్రక్రియను కొనసాగించారు.

## కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు పిలుపు



**నందికొట్కూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అంగన్వాడీ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 10న నంద్యాల జిల్లా కలె క్టరే ట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని సిఐటియు కార్యదర్శి టి. గోపాలకృష్ణ పిలుపునిచ్చారు.సిఐటియు కార్యాలయంలో జరిగిన అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఐసిడిఎస్ ఏర్పడి 50 సంవత్సరాలు అయినా వేత నాలు పెంచడంలో ప్రభుత్వాలు విఫలమ య్యాయని విమర్శించారు. గుజరాత్ హైకో ర్టు, సుప్రీంకోర్టు తీర్పుల ప్రకారం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, తగిన వేత నాలు, బకాయిలు, గ్రాట్యూటీ చెల్లించాలని ఆదేశించినా అమలు చేయలేదని తెలిపారు. రాష్ట్రంలో రెండు సంవత్సరాలుగా అధిక ారంలో ఉన్న కూటమి ప్రభుత్వం అంగ న్వాడ ీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, హెల్పర్లకు ప్రమోషన్లలో రాజకీయ జోక్యం తగదని అన్నారు. అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు అందరూ తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ కాశీ విశ్వేశ్వర మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న మేయర్



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నగరంలోని 57వ డివిజన్ పరిధిలో అంబేడ్కర్ స్టేడియం ఎదురుగా ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర మడేలేశ్వర స్వామి దేవస్థానాన్ని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మేయర్‌కు స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనపై కమిటీ సభ్యులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కొలిపాక రమ్యశ్రీ శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## బొమ్మకల్ బైపాస్‌లో బూడిద లారీ బోల్తా



**కరీంనగర్ రూరల్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** బొమ్మకల్ బైపాస్‌లోని ఫ్లైఓవర్ సమీపంలో బూడిద లోడుతో వెళ్తున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తా పడింది. క్యాబిన్ నుండి ట్యాంకర్ జారిపడి రోడ్డు పక్కన నిలిచిన లారీని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. అయితే రోడ్డుపై ట్యాంకర్ నిలిచిపోవడంతో కొద్దిసేపు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న కరీంనగర్ రూరల్ సి నిరంజన్ రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

## ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రజావాణికి వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి నిర్వహించగా అ దనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో షర్మిలతో కలిసి ప్రజల నుంచి అ ర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి దర ఖాస్తును తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. మొత్తం 169 దరఖాస్తులు అందగా, గృహ నిర్మాణ శాఖకు 67, కరీంనగర్ నగరపాలికకు 54 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

## అంబేద్కర్ స్టేడియం వాకింగ్ ట్రాక్ మరమ్మత్తులు కోరిన వాకర్స్ అసోసియేషన్



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియం వాకింగ్ ట్రాక్ మరమ్మత్తుల కోసం వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్, మేయర్, కమిషనర్‌లకు వినతిపత్రం సమర్పించారు.వాకింగ్ ట్రాక్ దెబ్బతిని గుంతలు ఏర్పడడంతో వర్షపు నీరు నిలిచి వాకింగ్ చేయడానికి ఇబ్బందులు కలుగుతున్నాయని, నిరుపయోగంగా ఉన్న మరో ట్రాక్‌ను కూడా మరమ్మతు చేసి వినియోగంలోకి తేవాలని కోరారు. అధికారులు వెంటనే స్పందించి త్వరలోనే పనులు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, ఎం.ఏ. హమీద్, బండవరం సుమన్, మిరియాల శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో అజోల్లా శిక్షణ సదస్సు



కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): శాతవాహన విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సుస్థిర వ్యవసాయం కోసం అజోల్లా సాగు, వాణిజ్యీకరణపై హ్యాండ్స్–ఆన్ ట్రైనింగ్ కార్యక్రమం సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ అజోల్లా రైతులకు తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందించే సహజ వనరని, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు.గౌరవ అతిథి డా. డి. హరికాంత్ మాట్లాడుతూ అజోల్లా సాగు ద్వారా పశువుల మేత, సేంద్రీయ ఎరువు, అదనపు ఆదాయ వనరులు లభిస్తాయని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి తోడ్పడతాయని అన్నారు.సభకు అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డా. ఎస్. రమకాంత్ మాట్లాడుతూ అకాడెమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ద్వారా ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ప్రాయోగిక శిక్షణ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు.కార్యక్రమ కన్వీనర్ డా. కిరణ్ సాయిని మాట్లాడుతూ అజోల్లా సాగు ద్వారా రైతులకు శాస్త్రీయ అవగాహన కల్పించడం కాలానుగుణ అవసరమని, శిక్షణలో అజోల్లా పెంపకం, పోషక విలువలు, వాణిజ్య అవకాశాలు, మార్కెటింగ్ విధానాలపై ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం ఎస్ఎఫ్ఐ




కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు రోజురోజుకూ తీవ్రమవుతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం వాటి పరిష్కారంలో విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ విమర్శించారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి, అనంతరం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను తగ్గించే కుట్రను వెంటనే ఉపసంహరించుకోవాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని మహిళా సంఘాలకే అప్పగించాలని డిమాండ్ చేశారు.అలాగే ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, ఎంఈఓ, డీఈఓ, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కంపెల్లి అరవింద్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సంజన, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీకి కాంట్రాక్టర్ల వినతి



సుల్తానాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): టీజీ ఎన్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న టెండర్, సాంకేతిక, పరిపాలనా, ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మెట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సీఎండీకి వినతిపత్రం సమర్పించారు. కాంట్రాక్టర్లు మాట్లాడుతూ టెండర్ షెడ్యూల్ రేట్లను మార్కెట్ ధరలకు అనుగుణంగా సవరించాలని, పనుల స్థలాలను సకాలంలో అప్పగించాలని, లైన్ క్లియరెన్స్ అలవెన్స్, మున్సిపాలిటీ ప్రాంతాల అలవెన్సులు మంజూరు చేయాలని కోరారు. అదనపు పనులు సంబంధిత అనుమతుల అనంతరం మాత్రమే అప్పగించాలని, రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, శంకుస్థాపన, ప్రారంభోత్సవ ఖర్చులను శాఖే భరించాలని సూచించారు.అలాగే రన్నింగ్ బిల్లులు, ఫైనల్ బిల్లులు సకాలంలో చెల్లించాలని, ఏకరీతి బిల్లింగ్ విధానం, కార్మిక వేతనాల వార్షిక సవరణ అమలు చేయాలని, డిఫెక్ట్ లయబిలిటీ కాలాన్ని ఆరు నెలలకు తగ్గించాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన సీఎండీ, కాంట్రాక్టర్లు ప్రస్తావించిన అంశాలను సానుకూలంగా పరి శీలించి దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ రావు, ఉపాధ్యక్షులు లిం గారావు, శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయ కులు మహేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, భాస్కర్, రఘు, శ్రీనివాస్, మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి



నల్లగొండ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మహనీయులు ఆశయ సాధన సమితి (మాస్), జగ్జీవన్ రామ్--అంబేద్కర్ భవన అభివృద్ధి కమిటీ, అంబేద్కర్ యువజన సంఘం, మాదిగ జేఏసి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.నల్గొండ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాల సమీపంలోని జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాస్ రాష్ట్ర అధ్యక్షులు పెరిక కరణ్ జయరాజ్, జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, గౌరవ అధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, ఉపాధ్యక్షులు పెరిక ఉమా మహేశ్వర్తో పాటు దళిత సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, మేధావులు, అధికారులు, న్యాయవాదులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యార్థి సంఘ నాయకులు, యువజన సంఘ నాయకులు పాల్గొని పూలమాలలతో ఘన నివాళులు అర్పిం చారు. ముఖ్య అతిథులుగా అడిషనల్ ఎస్పీ రమేష్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ అధికారి శశికళ, కమిటీ చైర్మన్ బొర్రా సుధాకర్, మాస్ రాష్ట్ర అధ్యక్షులు పెరిక కరణ్ జయరాజ్, గౌరవ అధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్, ప్రధాన కార్యదర్శి కందుల లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు కొప్పోలు అశోక్, వట్టపు శ్రవణ్, చింత శివరామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ కోఆప్షన్ సభ్యులు తీగల జాన్ శాస్త్రీ, మైనం విక్రమ్, దళిత సంఘాల నాయకులు, కార్పొరే ట ర్లు పెరిక యాదయ్య, బొజ్జ శంకరయ్య, స్వాతి, రాజశేఖర్, దీప్లా నాయక్, పట్టణ మాస్ అధ్యక్షులు ఇరిగి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కత్తుల సన్నీ, ఉపాధ్యక్షులు పెరిక హరి ప్రసాద్, చిట్టి పెరిక అంజయ్య, పేర్ల నరేందర్, పగడాల శివ, బొజ్జ సైదులు, బొజ్జ పాండు, కుడుతల నాగరాజు, మాతంగి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.తదనంతరం స్థానిక అంబేద్కర్--జగ్జీవన్ రామ్ భవనంలో కమిటీ చైర్మన్ బొర్రా సుధాకర్ ఆధ్వర్యంలో దళిత సంఘాల ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన నివాళులు అర్పించారు.

# ప్రతి ఓటును కాపాడే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బి.ఎల్.ఏ లదే

→ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



దేవరకొండ జూలై 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :దేవరకొండ, చింతపల్లి మండలాలో ఓటర్ల సవరణ కార్యక్రమంపై, కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలకు అవగాహన కల్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రతి ఓటును కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లపై ఉందని స్పష్టం చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రతి బి ఎల్ ఎ పూర్తి స్థాయిలో అవగాహనతో నిర్వహించాలని, ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత పేర్లను నమోదు చేయడంతో పాటు, తప్పుగా తొలగించిన లేదా పొరపాట్లు ఉన్న ఓట్లను వెంటనే సవరించాలని కోరారు.ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, పౌరునికి ఓటు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందడంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అందువల్ల అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును తప్పకుండా నమోదు చేయించి కాపాడాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు.అలాగే దేశవ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రక్రియలో బీజేపీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉన్న ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందనే అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, అర్హత కలిగిన ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ బి ఎల్ ఎ లు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి దరఖాస్తును పరిశీలిస్తూ, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతను సమర్థంగా నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పున్న కైలాష్ నేత, దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ నాయిని జమున మాదవరెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ ఛైర్మెన్ ఆలంపల్లి నర్సింహా, నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ ఎంఎ సిరాజ్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు మారుపాకుల సురేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ రయీస్,యూత్ కాంగ్రెస్ నాయకులు,ముఖ్య కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్మన్



ఖానాపూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ అంకం మౌనిక మహేందర్ సోమవారం పట్టణంలోని ప్రభుత్వ దవాఖానను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగులకు నాణ్యమైన వైద్యం అందించడం లేదని, కాంట్రాక్ట్ ఉద్యోగులు సమయపాలన పాటించకపోవడంతో ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉందని విమర్శించారు. ఎక్స్‌రే స్కానింగ్ మిషన్ మరమ్మత్తులు జరగకపోవడం, రక్తపరీక్షల కోసం సెల్ కౌంట్ మిషన్ లేకపోవడం వల్ల పేషెంట్లు ప్రైవేట్ ల్యాబ్‌లకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు.ఆసుపత్రి ఆవరణ చెత్త, పిచ్చిమొక్కలతో నిండిపోవడం వల్ల దోమలు పెరిగి రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. త్రాగునీటి సౌకర్యం లేకపోవడం, పేషెంట్లకు నాణ్యమైన భోజనం అందించడం లేదని పేర్కొన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలని, పరికరాలు, మందులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుమ్ముల ఆనంద్ కుమార్, బొప్పారపు సత్యవతి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండవేణి రమేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# బైక్ స్టాండ్‌గా ప్రయాణ ప్రాంగణం



ఖానాపూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి గ్రామంలో నిర్మల్‌మంచిర్యాల్ ప్రధాన రహదారిపై ప్రయాణికుల కోసం నిర్మించిన ప్రయాణ ప్రాంగణం బైక్ స్టాండ్‌గా మారింది. కొందరు ప్రయా ణికులు తమ మోటార్‌సైకిళ్లను అక్కడే పార్క్ చేసి బస్సుల్లో ఇతర గ్రామాలకు వెళ్లిపోవడంతో, ప్రయాణికులు కూర్చోవడానికి కూడా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.దీంతో గ్రామ పంచాయతీ పాలకవర్గం, ప్రయాణ ప్రాం గణంలో బైకులు పార్క్ చేసే వారికి రూ.500 జరిమానా విధించాలని తీర్మానించింది. ఇప్పటికైనా ఈ ప్రాంగణం ప్రయాణికుల కోసం ఉపయోగపడుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఘనంగా కోర్టు ఆవరణలో అన్నదాన కార్యక్రమం



పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పెద్దపల్లి జిల్లా కోర్టు ఆవరణలో సోమవారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. కక్షిదారుల ఆకలి తీర్చడం అభినందనీయం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పేర్కొ న్నారు. సుల్తానాబాద్ మాజీ బార్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, కేసుల నిమిత్తం మారుమూల ప్రాంతాల నుండి వచ్చే కక్షిదారులకు అన్నదానం చేయడం మానవత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రతి సోమవారం స్వచ్ఛంద సంస్థలు లేదా వ్యక్తులు ముందుకు వచ్చి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఎన్. మంజూల, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్, జి. మల్లారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, బొంకూరి బాబ్జి, కోటగిరి వాసు, సూపరింటెండెంట్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సింగపూర్ పెద్దమ్మ జాతర వేడుకలు



ఖానాపూర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖానాపూర్ మండలంలోని సింగపూర్ గ్రామంలో పెద్దమ్మ జాతర సోమవారం ఘనంగా జరిగింది. గత వారం రోజులుగా బోనాలు, పోతరాజుల విన్యాసాలు, ఇతర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించగా, ఆదివారం ఉదయం నుండి సోమవారం వరకు నిరంతర పూజలు జరిగాయి.జాతరలో మండల పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు వనభోజనాలు ఏర్పాటు చేసి ఉత్సవాన్ని మరింత ఉత్సాహంగా మార్చారు. చందు నాయక్ తండకు చెందిన అమర్ సింగ్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పూజలు ప్రధాన పూజారి లింగన్న ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా రాజకీయ నాయకులు కూడా హాజరై అమ్మవారికి మొక్కులు చెల్లించారు.

## ఘనంగా వరల్డ్ జూనోసిస్ డే వేడుకలు




**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ పశు సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా పశువైద్యశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ టవర్ ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్, డాక్టర్ వినోద్ కుమార్, డాక్టర్ లింగారెడ్డిని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రంగురాజు, ప్రధాన కార్యదర్శి నూనె వీర భాస్కర్, కోశాధికారి మండలోజు విజయ కుమార్ సన్మానించారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ మన ఆరోగ్యం కోసం జంతువులు, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామాల్లో పశుసంపద తగ్గిపో తున్నందుకు తగిన చర్యలు తీసుకోవాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచి ంచారు. తరువాత శర్మనగర్‌లోని ప్రెసిడెన్సీ స్కూల్‌లో విద్యార్థులకు కుక్క కాటు వల్ల కలిగే వ్యాధులు, జాగ్రత్తలు, అవసరమైన వ్యాక్సిన్లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు, ప్రెసిడెన్సీ స్కూల్ యాజమాన్యం జయశ్రీ, గౌతమ్ పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం మారం జగదీశ్వర్





**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ హామీ ఇచ్చారు. కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఉద్యోగుల సంఘం ఆహ్వానం మేరకు ఆయన సందర్శించి ఉద్యోగుల సమస్యలు, శాఖ పనితీరుపై సమీక్షించారు. ఈ సంద ర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్నను ఘనంగా సన్మానించారు. మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రైతుల కష్టసుఖాలు తెలిసిన నాయకుడిగా ఆకుల నరసన్న నియామకం అభినందనీయమని, వ్యవసాయ శాఖ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘాలతో కలిసి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఆకుల నరసన్న మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఉద్యోగుల సేవలు కీలకమని పేర్కొన్నారు. టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, వ్యవసా యాభివృద్ధికి ఆకుల నరసన్న నాయకత్వం ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు, ఉద్యోగుల సంఘం నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి వేడుకలు





**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ కాల్వ నర్సయ్య యాదవ్ 7వ వర్ధంతి వేడుకలు బొమ్మకల్‌లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, రాష్ట్ర కార్యదర్శి కడారి అయిలన్న నివాళులు అర్పించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ యాదవ జాతి రత్నం కాల్వ నర్సయ్య యాదవ్ బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాడారని, లేబర్ యూనియన్లకు, హమాలి సంఘాలకు, రిక్షా కార్మికులకు నాయకత్వం వహించి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపట్టడానికి ఆయన కీలక పాత్ర పోషించారని, ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సంఘాన్ని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్తూపం, విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కాల్వ నర్సయ్య యాదవ్ కుటుంబ సభ్యులు, సంఘం నాయకులు, జిల్లా అధ్యక్షులు, మహిళా నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే మా ధ్యేయం



**తెలకపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** లక్నారం గ్రామంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని గ్రామ సర్పంచ్ దుళ్ళ సువర్ణ తెలిపారు. గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులను వార్డ్ సభ్యులు, గ్రామ సెక్రటరీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. పరిశుభ్రమైన గ్రామం, ప్రజల ఆరోగ్యం, మెరుగైన మౌలిక వసతుల లక్ష్యంతో ఈ పనులు చేపట్టడం గ్రామాభివృద్ధి దిశగా ఒక కీలక ముందడుగని పేర్కొన్నారు. సర్పంచ్ మాట్లాడుతూ, "ప్రజల నమ్మకమే మా బలం. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, మాట నిలబెట్టుకుంటాం… అభివృద్ధిని కొనసాగిస్తాం" అని స్పష్టం చేశారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా, సుందరంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

## ప్రభుత్వ ధాన్యం అక్రమ దారిమళ్లిస్తున్న నిందితుడిపై పీడీ యాక్ట్




**సుల్తానాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా దారి మళ్లించి ప్రజల హక్కులను హరిస్తున్న వారిపై రామగుండం పోలీస్ కమిషనరేట్ ఉక్కుపాదం మోపుతోంది. కరీంనగర్ జిల్లా కట్టరాంపూర్‌కు చెందిన బండారి మారుతి (43)పై ప్రివెన్షన్ ఆఫ్ బ్లాక్ మార్కెటింగ్ అండ్ మెయింటెనెన్స్ ఆఫ్ సప్లైస్ ఆఫ్ ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్--1980 కింద పీడీ యాక్ట్ అమలు చేశారు. దర్యాప్తులో 2023--24 రబీ, ఖరీఫ్ సీజన్లలో 11,213 మెట్రిక్ టన్నుల వరి స్వీకరించిన నిందితుడు, అందులో 7,624 మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుండా ఇతర రైస్ మిల్లులకు విక్రయించినట్లు తేలింది. దీంతో ప్రభుత్వానికి రూ.27 కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు నిర్ధారణ అయింది. నిందితుడిపై 2024--26 మధ్య పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లో నాలుగు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. బెయిల్‌పై విడుదలైన అనంతరం కూడా అదే తరహా నేరాలకు పాల్పడినందున, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పీడీ యాక్ట్ అమలు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, ప్రభుత్వ ధాన్యం పేదల హక్కు. దానిని అక్రమంగా దోచుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించము. అవసరమైతే పీడీ యాక్ట్‌తో పాటు కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని హెచ్చరిం చారు. ఈ కేసులో పీడీ యాక్ట్ అమలుకు కృషి చేసిన పెద్దపల్లి ఏసీపీ కృష్ణ, సుల్తానాబాద్ సీఐ పి. రంజిత్‌రావు, ఎస్సై చంద్రకుమార్‌లను కమిషనర్ అభినందించారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని డిమాండ్




**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం కలెక్టర్‌కు మెమొరాండం సమర్పించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ, జిల్లాలో 200 పైగా కార్మికులు ఆన్లైన్లో పేర్లు నమోదు లేకుండా ఏళ్ల తరబడి ఎంపీడబ్ల్యూ వర్కర్లుగా పనిచేస్తున్నారని, వీరికి వేతనాలు నెలల తరబడి బకాయిగా ఉన్నాయని తెలిపారు. కొన్ని మండలాల్లో 18--20 నెలల వరకు జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని, సర్పంచులు, కార్యదర్శులు కుమ్మక్కై కార్మికులను ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నారని ఆరోపిం చారు. వేతనాలు ప్రతి నెల 10వ తేదీ లోపు కార్మికుల ఖాతాల్లో జమయ్యేలా చర్యలు తీసుకోవాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా వంటి ఉద్యోగ భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ అధ్యక్షుడు రాచర్ల మల్లేశం, సభ్యులు ఎలకపల్లి సారయ్య, రుద్రారపు నాంపల్లి, గాజర్ల రాజు, వడ్లూరి లక్ష్మీనారాయణ, మైస లక్ష్మి, కోయడ సమ్మయ్య, ములుగురి ప్రేమ్ కుమార్, మరియు వివిధ మండల కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు



**అచ్చంపేట, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అచ్చంపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అచ్చంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత మల్లేష్ మాట్లాడుతూ, "బాబు జగ్జీవన్ రామ్ (1908--1986) బాబుజీగా ప్రసిద్ధి చెందిన ఆయన భారత స్వాతంత్ర సమరయోధుడు, రాజకీయ నాయకుడు. 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలకు మంత్రిగా పనిచేసి, భారతదేశ చరిత్రలో ఎక్కువ కాలం పని చేసిన కేంద్ర క్యాబినెట్ మంత్రిగా నిలిచారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మాజీ ఎంపీపీ రామనాథం, మండల అధ్యక్షులు బుచ్చి రాములు, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు పాటించని స్కూల్‌పై కఠిన చర్యలు



**సుల్తానాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ అనుమతి లేకుండా 8వ, 9వ, 10వ తరగతులను నిర్వహిస్తున్న సుల్తానాబాద్ శ్రీ చైతన్య యూపీఎస్ పాఠశాలపై మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య చర్యలు తీసుకున్నారు. నర్సరీ నుంచి 7వ తరగతి వరకు మాత్రమే అనుమతి ఉన్నప్పటికీ, యాజమాన్యం ఉన్నత తరగతులను నడుపుతున్నట్లు విద్యాశాఖ గుర్తించింది. దీంతో సంబంధిత తరగతి గదులను సీజ్ చేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ అనుమతి లేని తరగతుల్లో చేర్పించకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో లేదా అనుమతి పొందిన పాఠశాలల్లోనే చేర్పించాలని అధికారులు సూచించారు. యాజమాన్యం వెంటనే అనుమతి లేని తరగతులను నిలిపివేయాలని, లేకపోతే విద్యాశాఖ నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రజల కోసం అభివృద్ధి జరగాలి తెలంగాణ రక్షణ సేన



**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కరీంనగర్ నుండి మైలారం వరకు లోయర్ మానేరు డ్యాం మీదుగా బ్రిడ్జి నిర్మాణం జరగాలని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్, బ్రిడ్జి జెఏసి అధ్యక్షుడు సంపత్ ఉదయ్ ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ప్రజల అభిప్రాయం మేరకు వంతెన నిర్మాణం జరగాలని, కొందరు ప్రజా ప్రతినిధుల ప్రయోజనాల కోసం కాకుండా మూడు మండలాల ప్రజల కోసం అభివృద్ధి జరగాలని వారు పేర్కొన్నారు. ఎలగందుల--గన్నేరువరం బ్రిడ్జి నిర్మాణం కేవలం కొన్ని ఊర్లకే ఉపయోగపడుతుందని, దాదాపు 100 కోట్ల ప్రజా ధనం వృథా అవుతుందని, అది రాజకీయ నాయకుల వ్యాపార ప్రయోజనాలకే ఉపయోగపడుతుందని విమర్శించారు. మైలారం గ్రామం నుండి బ్రిడ్జి నిర్మాణం జరిగితే దాదాపు 100 గ్రామాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రజేందర్, మనకొండూర్ నియోజకవర్గ ఇంచార్జ్ బుడుగె పర్శారం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేర్పించిన సంధ్య, కుమార్ ఆదర్శం



**సుల్తానాబాద్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి ఆదర్శంగా నిలిచిన ప్రభుత్వ ఉద్యోగులు తొట్ల సంధ్య, బండారి కుమార్‌లను ఘనంగా సన్మానించారు. మండల వ్యవసాయ అధికారిణి సంధ్య తన కూతురు విహాన్సీని, సెకండరీ గ్రేడ్ టీచర్ బండారి కుమార్ తన ఇద్దరు కూతుళ్లు ఆధ్యా, రియాలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో క్రమశిక్షణ, నాణ్యమైన విద్య, సకల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై భ్రమలు విడిచి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సూచించారు. ఊషన్నపల్లి పాఠశాల ఇప్పటికే జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా రెండుసార్లు బెస్ట్ స్కూల్ అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కాలేశ్వరం నీటిని ఎత్తిపోసి రైతాంగాన్ని ఆదుకోవాలి దాసరి మనోహర్ రెడ్డి




**పెద్దపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో సాగునీటి కోసం రైతులు తీవ్ర ఆవేదనతో ఎదురుచూస్తున్నారని పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పెద్దపల్లి బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గతంలో కాలేశ్వరం నీటితో అనేక జిల్లాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకున్నామని గుర్తుచేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో నీటిని ఎత్తిపోసే పనులను నిలిపివేసిందని విమర్శించారు. కన్నెపల్లి పంప్ హౌస్‌లను వెంటనే ప్రారంభించి నీటిని ఎత్తిపోస్తే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని, ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను పక్కనబెట్టి రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని మండిపడ్డారు. రైతాంగాన్ని మోసం చేస్తూ పంట నష్టానికి కారణమవుతున్న ఈ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మాజీ జడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇవ్వాలని ఎం .ఈ. ఓ కు వినతి

**దేవరకొండ జూలై 06.(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**దేవరకొండ మండలంలో పనిచేస్తున్న జర్న లిస్టులు తమ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలలో ఫీజు రాయితీపై సర్క్యులర్ విడుదల చేయాలని ఎంఈఓ కార్యాలయం ముందు జర్నలిస్టులు నిరసన తెలిపారు. టీయూడబ్ల్యూజే. (ఐజేయు) డివిజన్ అధ్యక్షుడు గాదె గిరిధర్ రావు ,ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కర్ణాకర్ మాట్లాడుతూ పాఠశాలు ప్రారంభమై 20 రోజులు అవుతున్నా జర్నలిస్టు పిల్లలకి ఫీజు రాయితీ సర్క్యులర్ విడుదల చేయలేదని వారు అన్నారు. తక్షణమే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన ఎంపీడీఓగా కే. రమేష్ బాధ్యతలు స్వీకరణ



**పాలకుర్తి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** పాలకుర్తి మండల నూతన ఎంపీడీఓగా కే. రమేష్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఇక్కడ ఎంపీడీఓగా పనిచేసిన పొలసాని శశికళ ఇటీవల పదవీ విరమణ చేయడంతో, కాల్వ శ్రీరాంపూర్ మండలంలో ఎంపీడీఓగా విధులు నిర్వహించిన రమేష్ బదిలీపై పాలకుర్తికి వచ్చారు. నూతన బాధ్యతలు చేపట్టిన రమేష్‌కు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు.

# వెల్దండ మండల ఇన్‌చార్జ్ ఎంపీవోగా గిరి గౌడ్ బాధ్యతలు స్వీకరణ



**వెల్దండ, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**వెల్దండ మండల కేంద్రంలో కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గిరి గౌడ్ సోమవారం మండల ఇన్‌చార్జ్ ఎంపీవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు.మండల ఎంపీవోగా పనిచేసిన లక్ష్మణ్ రాథోడ్ పదోన్నతి పొందడంతో మహబూబ్‌నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న గిరి గౌడ్‌కు ఇన్‌చార్జ్ అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగింది.

# ఉపాధ్యాయులకు వెంటనే పీఆర్సీ ప్రకటించాలి




**కల్వకుర్తి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**ఉపాధ్యాయులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వేతన సవరణ (పీఆర్సీ)ని రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే ప్రకటించాలని ఆల్ ఇండియా స్టేట్ టీచర్స్ ఫెడరేషన్ (ఏఐఎస్టీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. పర్వత్ రెడ్డి డిమాండ్ చేశారు.కొల్లాపూర్ మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సోమవారం ఎస్‌టియు ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని, సేవా ప్రయోజనాలు, వేతన సవరణ వంటి అంశాలను ఇకపై వాయిదా వేయకూడదని అన్నారు.ఉపాధ్యాయుల సంక్షేమం, సేవా భద్రత, ఉద్యోగ హక్కుల పరిరక్షణ జరిగితేనే ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఎస్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉపాధ్యాయుల ఐక్యతకు, హక్కుల సాధనకు బలమైన వేదికగా నిలుస్తుందని పర్వత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్, జిల్లా పూర్వ అధ్యక్షుడు ఎస్. మురళి, మండల అధ్యక్షుడు వరప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రుడు, సంఘ నాయకులు రమేష్, శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ భూమి పరిరక్షణకు వినతి



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ 5వ వార్డు నవచైతన్య కాలనీ సందబాయి సమీపంలోని గ్రామకంఠం భూమిలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ భూమిని పరిరక్షించాలని కోరుతూ దళిత కుటుంబాలు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం సమర్పించాయి. తరాలుగా ఎల్లమ్మ తల్లిని తమ ఆరాధ్య దైవంగా పూజిస్తున్నామని, కొందరు భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు. అలాగే కొల్లూరు కృష్ణాదేవి ఉద్దేశపూర్వకంగా 12 మంది దళిత కుటుంబాలపై అక్రమ కేసులు నమోదు చేయించి ఏడాదిగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎల్లమ్మ దేవాలయ భూమి ఆక్రమణకు గురికాకుండా రక్షణ కల్పించి దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వస్పుల జంగయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, జంతుక జానయ్య, జంతుక శంకర్, బలరాం, అశోక్, కృష్ణ, చిన్న, వగ్గు జంగయ్య, జంగయ్య, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన వంట సిబ్బంది ఇష్టారాజ్యం మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల

**కల్వకుర్తి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమికోన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన వంట సిబ్బంది నిర్దేశిత మెనూ పాటించకుండా విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నారని మున్సిపాలిటీ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ తీవ్రంగా విమర్శించారు.సోమవారం 18వ వార్డులోని పాఠశాలను వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, వార్డు కౌన్సిలర్ నాజియా మక్బూల్తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసిన అనంతరం, విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు.చైర్‌పర్సన్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం వంట చేయకుండా సిబ్బంది తమ ఇష్టం వచ్చినట్లు ఆహారం తయారు చేస్తున్నారు. దీని వల్ల నిరుపేద విద్యార్థులు సరైన భోజనం అందక ఆకలితో ఇబ్బంది పడుతున్నారు. నాణ్యత లేని ఆహారం వల్ల వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉంది" అని ఆవేదన వ్యక్తం



చేశారు.మధ్యాహ్న భోజన సిబ్బందిపై తక్షణ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించేలా అధికారులు చొరవ తీసుకోవాలని ఆమె కోరారు.మున్సిపాలిటీ చైర్‌పర్సన్ ఫిర్యాదును స్వీకరించిన మండల విద్యాధికారి శంకర్ నాయక్ స్పందిస్తూ, తక్షణమే



పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల భోజన విషయంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి, నాయకులు సోఫీ, దున్న సురేష్, పడకంటి వెంకటేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

**కరీంనగర్/సుల్తానాబాద్/హుజురాబాద్ జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నివాళులు అర్పించారు.కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో మంచిర్యాల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజన్ ప్రసాద్ తదితరులు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, అట్ట డుగు వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన జగ్జీవన్ రామ్ 1971 ఇండో--పాక్ యుద్ధంలో రక్షణ శాఖ మంత్రిగా దేశ విజయానికి కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు.అఖిల భారత ఫార్వర్డ్ బ్లాక్ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో బండారి శేఖర్, కార్పొరేటర్ బోట్ల శ్యామల, తంగేళ్ల కిరణ్



కుమార్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. నాయకులు మాట్లాడుతూ ఆయన సేవలు అనన్య సామాన్యమైనవని, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సుల్తానాబాద్‌లో డా. బీ ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆయన ప్రవేశపెట్టిన హరిత విప్లవం, కార్మిక సంస్కరణలు, జై జవాన్, జై కిసాన్ నినాదం దేశానికి చిరస్మరణీయమని అన్నారు.హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు, దళిత సంఘాలు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సభ్యులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ సేవలను స్మరించారు.

# ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**కరీంనగర్, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, ప్రముఖ విద్యావేత్త, దేశ సమైక్యతకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి సందర్భంగా కరీంనగర్ నగరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.తీగలగుట్టపల్లిలోని మేయర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం చేసిన త్యాగాలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని, కాశ్మీర్ సంపూర్ణ విలీనానికి ఆయన చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు తన క్యాంపు కార్యాలయంలో జయంతి కార్యక్రమం నిర్వహించి, ముఖర్జీ



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ఒకే దేశం, ఒకే రాజ్యాంగం, ఒకే జెండా లక్ష్యం కోసం ఆయన చేసిన బలిదానం చిరస్మరణీయమని, ఆర్టికల్ 370 రద్దు ఆయన త్యాగానికి నిజమైన నివాళి అని అన్నారు.కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ కార్యాలయంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ప్రవీణ్ రావు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం ముఖర్జీ నమ్మిన సిద్ధాంతాలు, చేసిన పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకమని, యువత ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొని డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి ఘనంగా నివాళులు అర్పించారు.

# అర్ధరాత్రి గర్భిణీకి అండగా నిలిచిన సర్పంచ్ నరేందర్ రెడ్డి

**➔ సమయస్ఫూర్తితో ఆసుపత్రికి తరలింపు.. అంబులెన్స్ ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్న ప్రజాప్రతినిధి**

**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** అర్ధరాత్రి వేళ ఆపదలో ఉన్న గర్భిణికి అండగా నిలిచి ఆకుతోటపల్లి సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన కంబాలపల్లి ఇందిరమ్మ కుమార్తె ఆదివారం రాత్రి 12 గంటల సమయంలో తీవ్ర పురిటి నొప్పులతో బాధపడుతుండగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి ఎలా తీసుకెళ్లాలనే ఆందోళనలో సర్పంచ్ నరేందర్ రెడ్డిని ఆశ్రయించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన ఆయన ఏమాత్రం ఆలస్యం చేయకుండా తన సొంత కారులో గర్భిణిని కోనాపూర్ గేట్ వరకు తరలించారు. ఇదే సమయంలో సుంకిరెడ్డి



రాఘవేందర్ రెడ్డితో మాట్లాడి అంబులెన్స్‌ను సిద్ధం చేయించారు. కోనాపూర్ గేట్ వద్దకు చేరుకున్న అంబులెన్స్‌లో గర్భిణిని సురక్షితంగా ఎక్కించి సకాలంలో ఆసుపత్రికి చేరేలా అన్ని ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ ఘటనలో మాజీ సర్పంచ్ రామచందర్, యువనేత న్యాలపట్ల కార్తీక్ కూడా సహకరించారు. సమయానికి స్పందించి గర్భిణికి సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్న సర్పంచ్ నరేందర్ రెడ్డి సేవలను గ్రామస్థులు ప్రశంసించారు. అలాగే అంబులెన్స్ ఏర్పాటు చేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, సహకరించిన మాజీ సర్పంచ్ రామచందర్, యువనేత కార్తీక్‌ల సేవలను కూడా అభినందించారు. ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు అర్ధరాత్రి సైతం అందుబాటులో ఉండి సేవ చేయడమే నిజమైన ప్రజాప్రతినిధి లక్షణమని ఈ ఘటన మరోసారి చాటిచెప్పిందని గ్రామస్తులు పేర్కొన్నారు.

# ప్రభుత్వ బడుల అభివృద్ధికి సర్పంచ్ నరేందర్ రెడ్డి చేయూత

**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా ఆకుతోటపల్లి సర్పంచ్ న్యాలపట్ల నరేందర్ రెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటు కున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తయారీకి కట్టెల పొయ్యిలను వినియోగిస్తున్న విషయం తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించి, తన సొంత నిధులతో రెండు గ్యాస్ సిలిండర్లు, స్టౌలను కొనుగోలు చేసి సోమవారం ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. దీంతో విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో వేగ గా మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా సర్పంచ్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి మెరుగైన సౌకర్యాలు కల్పించడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏర్పాట్లు చేశామని, విద్యాభివృద్ధికి అవసరమైన




మరిన్ని సౌకర్యాలు కూడా కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తున్నామని, ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలో 65 మంది, ఉన్నత పాఠశాలలో 60 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు విద్యలో రాణించేలా ప్రతిరోజూ సాయ ంత్రం 7 గంటల వరకు ప్రత్యేక ట్యూషన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. సర్పంచ్ నరేందర్ రెడ్డి చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు, వంట సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు అభినందించారు. కార్య క్రమంలో వార్డు సభ్యులు డి.కె., విజయ్, సాజిద్, స్వరూపతో పాటు ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంగళవారం, జూలై 07, 2026

RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన పాపిశెట్టి రాము

➔ వరికుప్పల రాములుకు నివాళులర్పించి.. కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం, భరోసా



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన వరికుప్పల రాములు మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ప్రముఖ సం ఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము సోమవారం పెద్దాపూర్ గ్రామంలోని మృతుడి నివాసానికి చేరుకుని పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. రాములు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దని ధైర్యం చెప్పారు. కష్టకాలంలో తాను అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రామన్న మానవతా దృక్పథాన్ని గ్రామస్థులు అభినందించారు. కార్యక్రమంలో రామన్న మిత్ర మండలి సభ్యులు భాస్కర్, రాఘవన్న, రాకేష్, శ్రీను, రమేష్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొని వరికుప్పల రాములకు ఘన నివాళులర్పించారు.

# ప్రజల కంటి ఆరోగ్యానికి రాఘవేందర్ రెడ్డి చేయూత

**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** గ్రామీణ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రముఖ శంకర నేత్రాలయ, చెన్నై వైద్య నిపుణుల ఆధ్వర్యంలో తలకొండపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న మెగా ఉచిత కంటి వైద్య శిబిరం సోమవారం మూడో రోజూ విజయవంతంగా కొనసాగింది. శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మూడో రోజు దాదాపు వెయ్యి మంది శిబిరాన్ని సందర్శించగా, 570 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 350 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 35 మందిని కంటి శుక్లాల శస్త్రచికిత్సలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఐక్యత ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక ఇబ్బందులతో వైద్యం పొందలేని ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. తలకొండపల్లి మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఉచిత సేవలను పొందుతున్నారని పేర్కొన్నారు. మూడు రోజులుగా నిర్వహించిన శిబిరంలో మొత్తం రెండు వేల మందికి పైగా సందర్శించగా, 1,200 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, 800 మందికి పైగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే 81 మందిని కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ నెల 12వ తేదీ వరకు శిబిరం కొనసాగనున్నందున తలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత వైద్య సేవలు పొందాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కళ్యాణ్ నాయక్, శ్రీనివాస్, రవి, ఉపసర్పంచ్ రమేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు నరేందర్ గౌడ్, శ్రీరాములు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు యాదయ్య, విజయ్ కుమార్, రఘు, శ్రీపతి, శ్రీను, భాస్కర్‌తో పాటు శంకర నేత్రాలయ వైద్య బృందం సభ్యులు పాల్గొన్నారు.



# బస్సు యాత్రకు సహకారం.. ప్రభాకర్ రెడ్డికి ఎంపీ సన్మానం



**తలకొండపల్లి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో వివరించేందుకు నిర్వహించిన మహనీయుల జ్ఞాన చైతన్య బస్సు యాత్ర విజయవంతంగా సాగడంలో విశేష సహకారం అందించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డిని సోమవారం నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మల్లు రవి ఘనంగా సన్మానించారు. బస్సు యాత్ర నిర్వహణకు నెల రోజుల పాటు ఉచితంగా బస్సును అందించి అన్ని విధాలుగా సహకరించిన ప్రభాకర్ రెడ్డి సేవలను ఎంపీ ప్రత్యేకంగా అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేరవేయడంలో పార్టీ నాయకులు ఇదే స్ఫూర్తితో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదల ఆత్మగౌరవమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

➔ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదలు కష్టాల నుంచి బయటపడి ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ జెండా పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన 11 చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో విడతలో నియోజకవర్గానికి 2,000 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. అనంతరం నాగర్‌కర్నూల్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి విద్యుత్ సరఫరా, పెండింగ్ అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అన్ని పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజాదర్బార్‌లో వివిధ మండలాల నుంచి వచ్చిన వినతులు స్వీకరించి సంబంధిత సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కిషన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు గౌడ్, ఆనంద్, గూడూరు శ్రీనివాసరెడ్డి, యాట నర్సింహ, జగన్, అజీజ్, విద్యుత్ శాఖ ఏడీఈ, ఏఈలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటరు సర్వేపై గ్రామస్తులకు అవగాహన



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామంలో బూత్ నంబర్--23 పరిధిలో ప్రత్యేక ఇంటింటి ఓటరు సర్వే పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) శ్రీకాంత్, జీపీవో భాగ్యలక్ష్మి పాల్గొని గ్రామస్తులకు ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఉద్దేశ్యం, ఎన్యూమరేషన్ ఫారం నింపే విధానం, అర్హత కలిగిన ప్రతి ఓటరు తమ వివరాలను సక్రమం గా నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాలు సరిగ్గా నమోదు కావాలంటే ప్రతి కుటుంబం సర్వే బృందానికి సహకరించాలని అధికారులు కోరారు. కొత్తగా ఓటు హక్కు పొందిన వారు, చిరునామా మారిన వారు, వివరాల్లో మార్పులు చేసుకోవాల్సిన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలు సమర్పించే సమాచారం ఆధారంగానే ఖచ్చితమైన ఓటరు జాబితా రూపొందుతుందని, ఎలాంటి అపోహలకు తావివ్వకుండా అధికారులు అందించే సూచనలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రఘుపతి, బీఎల్ఓ పుష్ప, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామస్తులు పాల్గొని ఓటరు సర్వే ప్రక్రియపై అధికారులను వివిధ సందేహాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేర్లు ఉండేలా చూసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

# ఫూలే ఆశయాల సాధనకు సమిష్టి కృషి అవసరం

➔ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు ఎం.డి. ఆసిఫ్ అలీకి ఘన సన్మానం



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మహాత్మా జ్యోతిరావు ఫూలే ఆశయాలను ఆచరణలో పెట్టి సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు ఎం.డి. ఆసిఫ్ అలీ అన్నారు. సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల అధ్యక్షుడు మాధారం గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ అలీ మాట్లాడుతూ ఫూలే జీవితాంతం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, విద్యా విస్తరణ, సామాజిక సమానత్వం కోసం చేసిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చూపిన బాటలో నడుస్తూ సమాజంలో ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం, ప్రజలు కలిసి పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఫైనాన్స్ కమిషన్ సభ్యుడిగా ప్రజల సంక్షేమం, స్థానిక సంస్థల బలోపేతం, అభివృద్ధి కోసం బాధ్యతాయుతంగా పనిచేస్తానని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ ఆసిఫ్ అలీ నియామకం ప్రజాసేవకు దక్కిన గుర్తింపని పేర్కొంటూ, ఆయన అనుభవం రాష్ట్ర అభివృద్ధికి, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ఎంతో ఉపయోగపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రోళ్ల రాఘవేందర్, భానుకిరణ్, మంకీ మహేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తిరుమలేష్, జాంగిర్ అలీ, మలే మల్లేష్ గౌడ్, సత్యం యాదవ్, మూడ రవి, జల్కం రమేష్, పార్వతి లక్ష్మణ్, కుకుట్ల మహేష్, కేషని మహేష్, క్యామ రాజేష్, చెగురి మహేష్, దోనాదుల మహేష్, సంతోష్ కుమార్, గండికోట మహేష్, మహేశ్వర్, శ్రీకాంత్, మనికిరణ్, ఏగిరిశెట్టి తరుణ్, యాదయ్య, భాస్కర్, శివ, చరణ్‌తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఎలిగేడు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఆరు మంది లబ్ధిదారులకు రూ.6, 00,696 విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను సోమవారం రోజున శివపల్లి గ్రామంలోని తన నివాసంలో స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడబిడ్డల పెళ్లిళ్లలో ఆర్థిక భారం తగ్గి, కుటుంబాలకు ఊరట లభిస్తోంది. సంక్షేమ పథకాలు సమాజంలో సమానత్వాన్ని పెంపొందిస్తున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ యాకన్న, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు సంతోష్ రావు, సుల్తానాపూర్ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య, కాంగ్రెస్ నాయకులు రమేష్, శివ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# చెన్నకేశవ స్వామి ఆలయ నూతన కమిటీకి ఘన సన్మానం

➔ ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలపై నాయకుల సూచనలు



**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కడ్తాల్ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ నూతన కమిటీ చైర్మన్ జంగారెడ్డి, సభ్యులు పిప్పల్ల యాదయ్య, కందికంటి రమేష్ గౌడ్, గురిగళ్ళ జంగయ్య, వాక్డవాత్ రామచందర్ నాయక్, బాచిరెడ్డి మంజుల నరేందర్‌లకు సోమవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడుతూ కడ్తాల్ ప్రాంతానికి ఆధ్యాత్మిక కేంద్రంగా ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆలయ సంప్రదాయాలను కాపాడటం, పారదర్శకంగా నిర్వహణ చేయడం నూతన కమిటీ ప్రధాన బాధ్యతగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తూ ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని, ఆలయ వైభవాన్ని మరింత పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి, వార్డు సభ్యులు ఎర్రోళ్ల రాఘవేందర్, భానుకిరణ్, మంకీ మహేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తిరుమలేష్, జాంగీర్ అలీ, మలే మల్లేష్ గౌడ్, సత్యం యాదవ్, మూడ రవి, జల్కం రమేష్, పార్వతి లక్ష్మణ్, కుకుట్ల మహేష్, కేషని మహేష్, క్యామ రాజేష్, చెగురి మహేష్, దోనాదుల మహేష్, సంతోష్ కుమార్, గండికోట మహేష్, మహేశ్వర్, శ్రీకాంత్, మనికిరణ్, ఏగిరిశెట్టి తరుణ్, యాదయ్య, భాస్కర్, శివ, చరణ్‌తో పాటు బీసీ సంక్షేమ సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ సామాజిక సంఘాల ప్రతినిధులు, యువ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమయస్ఫూర్తి, పట్టుదలతో ఉద్యోగాలు సాధించాలి సుంకిరెడ్డి

కల్వకుర్తి, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):కల్వకుర్తి పట్టణంలో 68 రోజులపాటు కొనసాగిన ఉచిత పోలీస్ ఎస్ఐ, కానిస్టేబుల్ శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సమయస్ఫూర్తి, పట్టుదల, ప్రణాళిక, ఆత్మవిశ్వాసంతో అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వ ఉద్యోగాలు సాధ్యమే. ప్రభుత్వ ఉద్యోగం అనేది కేవలం ఉపాధి మాత్రమే కాదు, కుటుంబానికి ఆర్థిక భరోసా, సమాజానికి సేవ చేసే గొప్ప అవకాశం" అని అన్నారు.పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధమైన చదువు, శారీరక దృఢత్వం, సమయపాలన, నిరంతర సాధన అవసరమని సూచించారు. అపజయాలను చూసి నిరుత్సాహపడకుండా ప్రతి ప్రయత్నాన్ని విజయానికి మార్గంగా మలుచుకోవాలని యువతకు పిలుపు



నిచ్చారు.68 రోజులపాటు శిక్షణను క్రమం తప్పకుండా వినియోగించుకున్న అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలు వారి ఉద్యోగ సాధనలో కీలకమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో "స్కిల్ ఫ్యాక్టరీ" ద్వారా ఏఐ, ఐటి, భాషా నైపుణ్యాలు, ఉపాధి మరియు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.శిక్షణ పొందిన అభ్యర్థులు మాట్లాడుతూ, ఉచితంగా నాణ్యమైన శిక్షణతో పాటు స్టడీ మెటీరియల్ అందించి తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొం దించి నందుకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ శిక్షణ తమ ప్రభుత్వ ఉద్యోగ లక్ష్య సాధనకు ఎంతో ఉపయోగపడిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శంకర్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో హౌస్ కౌన్సిల్ ప్రమాణ స్వీకారం



యాచారం, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):జడ్పీహెచ్ఎస్ మేడిపల్లి ప్రభుత్వ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థులు సోమవారం సాయంత్రం హెడ్‌మాస్టర్ ఉదయశ్రీ మరియు ఉపాధ్యాయుల సమక్షంలో హౌస్ కౌన్సిల్ మెంబర్స్‌గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన నాయకులు బాధ్యత, నిజాయితీ, క్రమశిక్షణతో వ్యవహరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. హెడ్ బాయ్ జాల జశ్వంత్, హెడ్ గర్ల్ అర్పియ ఆంజ్మ, డిప్యూటీ హెడ్ బాయ్ ఎస్. భాను, డిప్యూటీ హెడ్ గర్ల్ దోస వర్ష తమ విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తామని తెలిపారు.విద్యార్థులు మాట్లాడుతూ, పాఠశాల నియమ నిబంధనలను గౌరవిస్తూ, హౌస్ మరియు పాఠశాల కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయడానికి శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు టి. రవీందర్, జ్యోత్స్న హెప్సిబ, డి. వేణుగోపాల్ రెడ్డి, ఎస్. యాదయ్య, కె. రాంమోహన్, కె. కిషన్ నాయక్, బి. శ్రీకాంత్, పి. మలేషా, జె. గిరిజారాణి, వి. భాస్కర్, పి. విజయ, ఎం. పుష్పలత, ఎస్. రమేష్, టి. నర్సింగ్ రావుతో పాటు పీఆర్జీ ఫౌండేషన్ అధ్యక్షుడు రవీందర్ గుప్త పాల్గొన్నారు.

# గుప్తనిధుల తవ్వకాల కలకలం..!

- నల్లమల అటవీ ప్రాంతంలో భారీ తవ్వకాల ఆనవాళ్లు
- గబ్బు చెలిమా వద్ద క్షుద్రపూజలు జరిగినట్లు ప్రచారం
- అటవీశాఖ పర్యవేక్షణపై స్థానికుల అనుమానాలు

నంద్యాల, జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్): నల్లమల అటవీ ప్రాంతంలో మరోసారి గుప్తనిధుల వేట కలకలం రేపుతోంది. మహానంది నుంచి కృష్ణనంది వైపు వెళ్లే పాత అటవీ మార్గంలోని గబ్బు చెలిమా ప్రాంతంలో భారీ స్థాయిలో తవ్వకాలు జరిగిన ఆనవాళ్లు వెలుగుచూడడంతో స్థానికంగా తీవ్ర చర్చ జరుగుతోంది. సంఘటనా స్థలంలో పెద్ద ఎత్తున గుంతలు తవ్విన గుర్తులు కనిపిస్తుండగా, కొందరు క్షుద్రపూజలు నిర్వహించిన ఆనవాళ్లు కూడా ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే ఈ అంశంపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ లేదు.ఈ ప్రాంతంలో గతంలోనూ గుప్తనిధులు ఉన్నాయనే ప్రచారం విస్తృతంగా సాగింది. కాలక్రమేణా ఈ పాత అటవీ మార్గం మూసుకుపోవడంతో



దానిని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు రహస్యంగా తవ్వ కాలు నిర్వహించినట్లు భావిస్తున్నారు. తవ్వకాల అనంతరం విలువైన వస్తువులు లభించినట్లు ప్రచారం జరుగుతున్నప్పటికీ, దీనిపై ఇప్పటివరకు అధికారిక ధృవీకరణ వెలువడలేదు.గబ్బు చెలిమా ప్రాంతం తెలుగుగంగ ప్రధాన కాలువకు, అటవీశాఖ పర్యవేక్షణలో ఉండే మార్గాలకు అత్యంత సమీపంలోనే ఉన్నప్పటికీ, ఇంత భారీ స్థాయిలో తవ్వకాలు జరుగుతున్నా సంబంధిత అధికారుల దృష్టికి ఎలా రాలేదన్న ప్రశ్నలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. అటవీశాఖ నిఘాపై అనుమానాలు వ్యక్తం చేస్తూ, ఈ ఘటన వెనుక ఏవైనా అధికారుల నిర్లక్ష్యం లేదా ఇతర కారణాలున్నాయా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.గుప్తనిధుల పేరుతో నల్లమల అటవీ ప్రాంతంలో జరుగుతున్న అక్రమ తవ్వకాలు పర్యావరణానికే కాకుండా పురావస్తు సంపదకు కూడా ముప్పుగా మారుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అటవీశాఖ, పోలీసులు, సంబంధిత శాఖలు సంయుక్తంగా విచారణ చేపట్టి వాస్తవాలను వెలికితీయడంతో పాటు, ఇటువంటి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# అన్నబోయినపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

మాడుగుల, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నబోయినపల్లి సాగర్ హైవేపై హరిహర కళాక్షేత్రం సమీపంలో సోమవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు.ప్రాథమిక సమాచారం ప్రకారం, హైదరాబాద్ వైపు వెళ్తున్న మారుతి బ్రెజ్జా కారు ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న వెనుకొండ బాబు మరియు బుర్రి బాబు (మార్కాపురం జిల్లా, రాయవరం (గ్రామం) అక్కడికక్కడే మృతి చెందారు.సమాచారం అందుకున్న వెంటనే మాడుగుల పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టి, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు మాడుగుల పోలీస్ స్టేషన్ సిఐ వేణుగోపాల్ తెలిపారు.

# ర్యాకల్ దేవ్ పల్లిలో ప్రత్యేక ఓటర్ సవరణ



ఎలిగేడు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఎలిగేడు మండలంలోని ర్యాకల్ దేవ్ పల్లిలో సోమవారం ప్రత్యేక ఓటర్ సవరణ కార్యక్రమాన్ని సర్పంచ్ మద్దెల రమాదేవి సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ఎస్ఐఆర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైన ఆయుధం. అందరూ ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలి" అని పిలుపునిచ్చారు.ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడిగె శివకృష్ణ గౌడ్, పంచాయతీ కార్యదర్శి కే. అశోక్,
బీఎల్ఓ ఓదేశ్వరి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎలిగేడులో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఎలిగేడు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఎలిగేడు మండల కేంద్రంలోని నాలుగవ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ కప్పల ప్రవీణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రత్యేకంగా కృషి చేసి, ఈజీఎస్ నిధుల ద్వారా రూ.20 లక్షలు కేటాయించారు. గ్రామ ప్రజల తరఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు" అని తెలిపారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏఈ రవీందర్, ఉపసర్పంచ్ ముంజం నరేశ్, వార్డు సభ్యుడు మడుపు నరేందర్, మాజీ ఉపసర్పంచ్ కోరుకంటి వెంకటేశ్వర్ రావు, కాంగ్రెస్ నాయకులు చింతకుంట మనోహర్ రావు, బూర్ల సత్యనారాయణ, నాయకులు ముంజంపల్లి రాకేశ్, నరేందర్ బండ రమేశ్, తంగెళ్ల శ్రీధర్, బుర్ర శ్రీనివాస్, బాసంపల్లి వినోద్, రవి, సాయి, అజయ్
తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభ శాంతినికేతన్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్ఎస్ఎఫ్ డిమాండ్



కర్నూలు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఎమ్మిగనూరు మండలం చెన్నపురం గ్రామంలోని ప్రతిభ శాంతినికేతన్ యూపీ పాఠశాల ప్రభుత్వ అనుమతులు, రికగ్నిషన్, కనీస మౌలిక వసతులు లేకుండా కొనసాగుతోందని ఆరోపిస్తూ ఆర్ఎస్ఎఫ్ జిల్లా కమిటీ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేటూరి రంగస్వామి మాట్లాడుతూ, తగిన తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, భద్రతా ప్రమాణాలు లేకుండా పాఠశాలను నడపడం విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడుతోందని విమర్శించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ అక్రమంగా పాఠశాలను నిర్వహించడం బాధాకరమని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడుపుతున్న యాజమాన్యంపై చర్యలు తీసుకుని ఆ పాఠశాలను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమాలకు వెనకాడమని హెచ్చరించారు.

# బొల్లి అంటువ్యాధా.. ఇది ఎలా వ్యాప్తి చెందుతుంది.. కారణాలేంటి..?

చర్మంపై అకస్మాత్తుగా తెల్లని మచ్చలు కనిపిస్తే చాలామంది అవి బొల్లి (విటిలిగో) వ్యాధి వేగంగా వ్యాపిస్తోందని లేదా ఇతరులకు అంటుకుంటుందని భయపడుతుంటారు. అయితే ప్రతి తెల్లని మచ్చ బొల్లి వ్యాధే కాదు. అలాగే బొల్లి అంటువ్యాధి కూడా కాదని చర్మవ్యాధి నిపుణులు స్పష్టం చేస్తున్నారు. సరైన సమయంలో వైద్యులను సంప్రదిస్తే ఆధునిక చికిత్సలతో ఈ వ్యాధిని నియంత్రించడంతోపాటు చర్మం మళ్లీ సహజ రంగును పొందే అవకాశాలు కూడా ఉంటాయని చెబుతున్నారు. బొల్లి అంటే స్వయం ప్రతిరక్షక (ఆటో ఇమ్యూన్) చర్మవ్యాధి. ఇందులో చర్మానికి రంగును ఇచ్చే మెలనిన్‌ను ఉత్పత్తి చేసే మెలనోసైట్స్ అనే కణాలు దెబ్బతినడం లేదా నాశనం కావడం వల్ల చర్మంపై తెల్లని మచ్చలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో శరీరంలోని రోగనిరోధక వ్యవస్థ పొరపాటున ఆరోగ్యకరమైన కణాలపైనే దాడి చేస్తుంది. దీనికి కచ్చితమైన కారణం ఇంకా పూర్తిగా తెలియకపోయినా జన్యుపరమైన, పర్యావరణ సంబంధిత అంశాలు కలిసి ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.అంటు వ్యాధా..?బొల్లి అంటువ్యాధి కాదు. బాధితులను తాకడం, వారితో కలిసి భోజనం చేయడం, ఒకే టవల్ లేదా ఇతర వస్తువులు ఉపయోగించడం వల్ల ఈ వ్యాధి మరొకరికి వ్యాపించదు. అలాగే ఇది బ్యాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవుల వల్ల వచ్చే వ్యాధి కూడా కాదు. కొన్ని ఆహారాలు తినడం, ఇన్ఫెక్షన్లు లేదా పరిశుభ్రత లోపం వల్ల బొల్లి వస్తుందనే నమ్మకానికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవు. ఈ వ్యాధి ఏ వయసులోనైనా వచ్చే అవకాశాలు ఉంటాయి. అయితే సాధారణంగా 30 ఏళ్లలోపు వయసులో ఎక్కువగా కనిపిస్తుంది. పిల్లలు, యువతలో కూడా ఇది వస్తుంది. కుటుంబంలో ఇప్పటికే బొల్లి లేదా ఇతర ఆటో ఇమ్యూన్ వ్యాధులు ఉన్నవారికి ఈ సమస్య వచ్చే అవకాశం కొంత ఎక్కువగా ఉంటుంది. అయితే



కుటుంబ చరిత్ర లేకపోయినా కొందరిలో బొల్లి అభివృద్ధి చెందుతుంది.వ్యక్తిని బట్టి మారుతుంది..బొల్లి కొందరిలో శరీరంలోని ఒకే ప్రాంతానికి పరిమితమై చాలా సంవత్సరాలు అలాగే ఉండిపోతుంది. మరికొందరిలో మాత్రం తెల్లని మచ్చలు క్రమంగా పెద్దవిగా మారడం లేదా శరీరంలోని ఇతర భాగాల్లో కొత్త మచ్చలు ఏర్పడడం జరుగుతుంది. వ్యాధి ఎలా పురోగమిస్తుందో ప్రతి వ్యక్తిలో భిన్నంగా ఉంటుంది. అధిక మానసిక ఒత్తిడి, చర్మానికి గాయాలు, తీవ్రమైన ఎండ వల్ల కలిగే సన్‌బర్న్ వంటి పరిస్థితులు కొందరిలో కొత్త మచ్చలు వచ్చే ప్రక్రియను వేగవంతం చేస్తాయి. అయితే దీనివల్ల ఇతరులకు ఎలాంటి ప్రమాదం ఉండదు. బొల్లి చికిత్సలో ప్రారంభ దశలోనే వైద్యులను సంప్రదించడం చాలా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. ఆధునిక చికిత్సలతో చాలామందిలో చర్మం మళ్లీ సహజ రంగును పొందే అవకాశం ఉంటుందిచికిత్సకు సమయం పట్టే అవకాశం..ముఖ్యంగా ముఖంపై ఉండే చిన్న తెల్లని మచ్చలు త్వరగా మెరుగుపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అయితే పెదవులు వంటి శ్లేష్మ పొరలపై లేదా ఎముకలు ఎక్కువగా ఉండే భాగాల్లోని మచ్చలకు చికిత్స ఫలితాలు కనిపించడానికి ఎక్కువ సమయం పడుతుంది. చర్మంపై కనిపించే ప్రతి తెల్లని మచ్చ బొల్లి అని భావించడం సరైంది కాదు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ



నంద్యాల, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బనగానపల్లెలో పర్యటించనున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను జిల్లా మంత్రి, కలెక్టర్, ఎస్పీ సోమవారం పరిశీలించారు.సభా ప్రాంగణం, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు, వీఐపీ రాకపోకల మార్గాలు, ప్రజల ప్రవేశ–నిష్క్రమణ మార్గాలను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. భద్రతా ఏర్పాట్లపై సంబంధిత పోలీసు అధికారులకు సూచనలు ఇచ్చి, ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా
పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## సబ్ జైలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి



**నందికొట్కూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి స్థానిక సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేసి, ముద్దాయిలతో ముఖాముఖి నిర్వహించారు. న్యాయ సేవల విలువలను వివరించి, ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయవాదులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.జైలులో 70 ఏళ్లు పైబడిన ముద్దాయిల వివరాలు తెలుసుకుని, లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించారు. ఉచిత న్యాయ సేవలు, సలహాలు పొందేందుకు హెల్ప్‌లైన్ 15100 ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. అనంతరం జైలు పరిసరాలు, భోజన వసతులు, వైద్య సదుపాయాలను పరిశీలించి, స్థానిక కోర్టు ఆవరణంలో పోలీస్ అధి.కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసు లు పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు ఇన్‌చార్జి శ్రీనివాసులు, ప్యానల్ న్యాయవాదులు వెంకటేశ్వర్లు, శివరామచంద్రారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత రేబీస్ టీకా కార్యక్రమం



**నందికొట్కూరు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు ఏరియా వెటర్నరీ హాస్పిటల్‌లో ఉచిత రేబీస్ టీకా కార్యక్రమం నిర్వహించారు. పెంపుడు జంతువుల యజమానులు మంచి స్పందన చూపగా, సుమారు 25 కుక్కలు, పిల్లులకు టీకాలు అందించారు.అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి. వరప్రసాద్ మాట్లాడుతూ, రేబీస్ అనేది జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే ప్రమాదకరమైన వ్యాధి అని, ప్రతి సంవత్సరం పెంపుడు జంతువులకు టీకా వేయించడం ద్వారా దీన్ని పూర్తిగా నివారించవచ్చని తెలిపారు. జంతువుల ఆరోగ్య సంరక్షణపై యజమానులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ భరత్ కుమార్, పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నారాయణపల్లిలో అంగనవాడి కేంద్రం ప్రారంభం



**ఎలిగేడు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**ఎలిగేడు మండలంలోని నారాయణపల్లి గ్రామంలో అంగనవాడి కేంద్రాన్ని మరమ్మత్తులు పూర్తి చేసి, ఉపసర్పంచ్ కొత్తిరెడ్డి బాపురెడ్డి చేతుల మీదుగా సోమవారం నూతనంగా ప్రారంభించారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించి, బాలమృతం మరియు గుడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ, “అంగనవాడి కేంద్రాలు గ్రామీణ చిన్నారుల ఆరోగ్యం, విద్యా అభివృద్ధికి కీలకమైన వేదికలు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి” అని సూచించారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాపయ్య, వార్డు సభ్యులు, అంగనవాడి టీచర్ సరస్వతి, గ్రామ పెద్దలు గుడుగుల మహేందర్, కొత్తిరెడ్డి శాంతిరెడ్డి, ఆశ వర్కర్ సరోజ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు షీటీం పనిచేస్తుంది



**ఎలిగేడు, జూలై 6(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మహిళల భద్రతకు షీటీం నిరంతరం పనిచేస్తుందని షీటీం సభ్యురాలు స్నేహలత అన్నారు. ఎలిగేడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు షీటీం అవగాహన సదస్సును నిర్వహించారు.
ఈసంధర్భంగా షీటీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రతతోపాటు, చైల్డ్‌సేఫ్టీ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ టీనేజ్ గూర్చి వివరించారు. మహిళల రక్షణకోసం ప్రతి రోజు బస్టాండు, ప్రధానచౌరస్తాలలో జనసమీకరణ ప్రాంతాలు పాఠశాలలు, కాలేజీల వద్ద షీటీం నిరంతరం నిఘా ఉంచడం జరుగుతుందన్నారు. ఎవరైనా వేదింపులకు గురిచేస్తే మహిళలు, విద్యార్థినీలు భయపకుండా 6303923700 నంబర్ ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. అత్యాశకుపోయి సైబర్ క్రైం వాటి జోలికి పోకుండా ఉండాలన ఎవరైనా ఆన్లైన్లో మోసాలు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కు సమాధారం అందించాలని, మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గంధ్ర దేవేందర్ రావు, షీ టీం సభ్యులు సురేష్, మౌనిక, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం

➔ నాలుగు మండలాలు, ఆమనగల్లు మున్సిపాలిటీకి కొత్త అధ్యక్షులు – పీసీసీ ఉత్తర్వులు జారీ



ఆమనగల్లు మండల అధ్యక్షుడిగా కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడిగా అవ్వారి శివలింగం



తలకొండపల్లి మండల అధ్యక్షుడిగా కాసు శ్రీనివాస్ రెడ్డి



కడ్తాల మండల అధ్యక్షుడిగా పోతుగంటి శంకర్



మాడుగుల మండల అధ్యక్షుడిగా బట్టు కిషన్ రెడ్డి

**ఆమనగల్లు, జూలై 6 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేసే దిశగా నాలుగు మండలాలు, ఆమనగల్లు మున్సిపాలిటీకి కొత్త అధ్యక్షులను పీసీసీ నియమించింది. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రతిపాదనలు, డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి సిఫారసుల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సోమవారం నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ వెల్లడించారు. ఆమనగల్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోలేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా జేఏసీ చైర్మన్ అవ్వారి శివలింగం, కడ్తాల మండల అధ్యక్షుడిగా అన్మాస్‌పల్లి మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్, మాడుగుల మండల అధ్యక్షుడిగా బట్టు కిషన్ రెడ్డి, తలకొండపల్లి మండల అధ్యక్షుడిగా లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డిని నియమించినట్లు తెలిపారు. నూతనంగా బాధ్యతలు చేపట్టనున్న అధ్యక్షులను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అభినందించారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని వారికి సూచించినట్లు తెలిపారు. ఈ నియామకాలతో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు లభిస్తుందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

# రోజూ తగినంత నిద్ర పోతున్నప్పటికీ అలసటగా అనిపిస్తుందా.. అందుకు కారణాలు ఇవే.. ఏం చేయాలంటే..



తగినంత నిద్రపోయినా ఉదయం లేవగానే అలసటగా అనిపించడం, రోజంతా నీరసంగా ఉండటం చాలామంది బిజీ జీవనశైలికి సంబంధించిన సాధారణ సమస్యగా భావిస్తుంటారు. అయితే ఇలాంటి అలసట తరచూ కొనసాగితే అది శరీరంలో హార్మోన్ల అసమతుల్యతకు సంకేతం అయ్యే అవకాశాలు ఉంటాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా థైరాయిడ్ పనితీరు మందగించడం లేదా కార్టిసోల్ హార్మోన్ స్థాయిల్లో మార్పులు శరీర శక్తిని నెమ్మదిగా తగ్గిస్తాయని చెబుతున్నారు. సాధారణంగా హార్మోన్లు శరీరంలోని జీవక్రియలు, నిద్ర, ఆకలి, భావోద్వేగాలు, శక్తి ఉత్పత్తి వంటి కీలక ప్రక్రియలను నియంత్రిస్తాయి. ఇవి సమతుల్యంలో ఉన్నప్పుడే శరీరం సక్రమంగా పనిచేస్తుంది. కానీ హార్మోన్లలో మార్పులు చోటుచేసుకుంటే తగినంత విశ్రాంతి తీసుకున్నా అలసట తగ్గకుండా రోజంతా నీరసంగా ఉండే పరిస్థితి ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలు ఉంటే..నిరంతర అలసటకు అత్యంత సాధారణ కారణాల్లో ఒకటి హైపోథైరాయిడిజం లేదా థైరాయిడ్ గ్రంథి తక్కువగా పనిచేయడం. థైరాయిడ్ శరీర జీవక్రియలను నియంత్రించే ప్రధాన గ్రంథి. దీని హార్మోన్లు తగ్గిపోతే జీవక్రియ మందగించి అసాధారణ అలసట, మందకొడితనం, ఏకాగ్రత లోపం, బరువు పెరగడం, చలిని ఎక్కువగా అనుభవించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వీటిని చాలామంది వయస్సు పెరగడం లేదా అధిక పనిభారం వల్ల వచ్చినవిగా భావించి నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ చికిత్స లేకపోతే శక్తి తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు, మొత్తం ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీర్ఘకాలిక ఒత్తిడి కూడా హార్మోన్ల సమతుల్యతను దెబ్బతీస్తుంది. అడ్రినల్ గ్రంథులు ఉత్పత్తి చేసే కార్టిసోల్ హార్మోన్ శరీరాన్ని అప్రమత్తంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అయితే నిరంతర ఒత్తిడి, నిద్రలేమి, మానసిక ఆందోళన కారణంగా కార్టిసోల్ స్థాయిల్లో మార్పులు వస్తే పగటిపూట తీవ్రమైన అలసట, రాత్రిపూట నిద్ర పట్టకపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయి.హార్మోన్ల మార్పులు..కార్టిసోల్ అసమతుల్యత ఎక్కువకాలం కొనసాగితే శారీరక అలసటతోపాటు మానసికంగా కూడా తీవ్ర ప్రభావం పడుతుంది. చిరాకు, ఏకాగ్రత తగ్గడం, తలనొప్పి, తీపి పదార్థాలు తినాలనే కోరిక పెరగడం, భావోద్వేగ అస్థిరత వంటి లక్షణాలు కనిపిస్తాయి. మహిళల్లో కొన్ని జీవిత దశల్లో హార్మోన్ల మార్పులు ఎక్కువగా ఉండటంతో అలసట సమస్య అధికంగా కనిపిస్తుంది. రుతుక్రమం, గర్భధారణ, రుతువిరతి ప్రారంభ దశ, మెనోపాజ్ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరోన్ హార్మోన్ల స్థాయిల్లో హెచ్చుతగ్గులు ఏర్పడి నిద్రలో అంతరాయం, శక్తి తగ్గడం, మానసిక స్థితిలో మార్పులు కలుగుతాయి. అలాగే పీసీఓఎస్ (ప్రస్తుతం పీఎంఓఎస్‌గా కూడా పిలుస్తున్నారు) ఉన్న మహిళల్లో ఇన్సులిన్ నిరోధకత, హార్మోన్ల అసమతుల్యత కారణంగా అలసట మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. దీనికి రక్తహీనత, విటమిన్ లోపాలు, రక్తంలో చక్కెర స్థాయిల్లో మార్పులు తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుంది.ప్రారంభ దశలోనే గుర్తిస్తే మంచిది..తగినంత నిద్రపోయినా అలసట తగ్గకపోవడం, రోజువారీ పనులకు ఆటంకం కలగడం, ఏకాగ్రత తగ్గడం, భావోద్వేగాలపై ప్రభావం పడడం వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించడం అవసరం. సాధారణ రక్త పరీక్షల ద్వారా థైరాయిడ్ పనితీరు, రక్తంలో చక్కెర స్థాయిలు, విటమిన్ లోపాలు, హార్మోన్ల స్థాయిలను పరీక్షించి అసలు కారణాన్ని గుర్తించవచ్చు. ప్రారంభ దశలోనే సమస్యను గుర్తిస్తే చాలా హార్మోన్ సంబంధిత వ్యాధులకు సమర్థవంతమైన చికిత్స అందుబాటులో ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. అలసటను కేవలం పనిభారం లేదా నిద్రలేమి ఫలితంగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు. తగినంత విశ్రాంతి తీసుకున్నప్పటికీ శక్తి తిరిగి రాకపోతే అది శరీరం పంపిస్తున్న ముఖ్యమైన హెచ్చరిక సంకేతంగా గుర్తించి వైద్య పరీక్షలు చేయించుకోవడం ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఉత్తమ మార్గమని నిపుణులు పేర్కొంటున్నారు.